



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

నాకు ఒక ఆడపిల్ల ఉండి ఉంటే బాగుండేది. ప్రతి ఆడబిడ్డను నాసొంత బిడ్డగానే భావిస్తాను. మగపిల్లలతో సమానంగా ఆడవారు రాణిస్తారని నమ్ముతాను. ఒకప్పుడు ఆడపిల్లల్ని భారంగా భావించేవారు. అబ్బాయిల్ని చదివించి, అమ్మాయిలకు పెళ్లిచేసి పంపేవారు. మహిళలకు ఆర్థికస్వాతంత్ర్యం లేకపోవడాన్నిచూశాను కాబట్టే, వారికాళ్లపై వారు నిలబడాలని డ్వాక్రాసంఘాలు ఏర్పాటుచేశాను.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# సంపన్నులుగా పేదలు.. అగ్రగామిగా తెలుగుజాతి

## జన్మదిన సందర్భంగా చంద్రబాబు సంకల్పం

ఐడియాలజీ కాన్సెప్ట్ ను విడుదల చేసిన చంద్రబాబు
సంపద సృష్టించి సమంగా పంచాలన్నదే నా ఆలోచన
ఆర్థిక అసమానలతల తొలగింపుకు ప్రత్యేక పాలసీలకు రూపకల్పన
ఎప్పుడూ నిత్యనూతనంగా ఆలోచిస్తాను
మార్గాపురంలో మహిళలతో ఆత్మీయ సమావేశం లో



పేద ప్రజలను కోటీశ్వరును చేయడమే తన సంకల్పం అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం చంద్రబాబు నాయుడు మార్కాపురంలో మహిళలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొని ఒక ఐడియాలజీ కాన్సెప్ట్ ను విడుదల చేశారు. రెండు అంశాలపై సంకల్పం తీసుకుంటున్నట్లు ఆయన సభలో ప్రకటించారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా, ఏ రంగంలో ఉన్నా నంబర్ 1 స్థానంలో నిలవాలన్నది నా తొలిసంకల్పం అని చంద్రబాబు నాయుడు చెప్పారు. దాని కోసం పని చేస్తానన్నారు. తెలుగు ప్రజల్లో ఉండే పేద వర్గాల వారు కోటీశ్వరులు కావాలన్నది నా రెండోసంకల్పం అని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అనుభవం, విజన్, టెక్నాలజీ వాడుకోవడం, సంపన్నులు తోటి వారికి సాయం చేయడం, ప్రజల మద్దతుతో ఈ కలను సాకారం చేసుకోవచ్చు అని

IIలో



# వైసీపీ పని అయిపోయింది.. మళ్ళీ గెలిచే అవకాశం లేదు

## చంద్రబాబు నాయుడు

- 6 నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం
- పేదలను కోటీశ్వరులను చేసే బాధ్యత టిడిపి తీసుకుంటుంది
- విశాఖ కాదు ఇడుపులపాయ వెళ్ళాలి
- రాష్ట్రంకోసం ఒక్కసారైనా డిల్లీ వెళ్ళారా?
- మార్కాపురం లో భారీ రోడ్ షో, బహిరంగసభల్లో చంద్రబాబు

జగన్ ఒక పిచ్చోడిలా తయారు అయ్యాడు. మరో ఆరునెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది. వైసీపీ పని అయ్యిపోయింది. మళ్లీ గెలిచే అవకాశం లేదు అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు

VIIలో

# విద్యారంగాన్ని ప్రక్షాళన చేస్తాం

## నారా లోకేష్

- అధికారంలోకి వచ్చాక కర్నూలుకు పరిశ్రమలు తెస్తాం
- ఉద్యోగావకాశాలు కల్పించి వలసలను నివారిస్తాం
- ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని పునరుద్ధరిస్తాం
- 100వరోజు పాదయాత్రలో యువత మేనిఫెస్టో ప్రకటిస్తాం
- మరోసారి జగన్ సిఎం అయితే రాష్ట్రం బీహారే!
- యువతతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్



టీడీపీ అధికారంలోకి వచ్చాక కేజీ టు పీజీ వరకు ఉన్న సబ్జెక్టులను మారుస్తాం, విద్యారంగాన్ని ప్రక్షళన చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. చదువులు

Vలో



నీకాడ కొచ్చేత్తున్నా...అప్పలకొండా అప్పలకొండా!

# బెంజి మంత్రి అవినీతి చిట్టా ఇదే ...

## ఆధారాలు విడుదల చేసిన నారా లోకేష్

బెంజ్ మంత్రి గుమ్మనూరు జయరాం అవినీతి చిట్టా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష విడుదల చేశారు. ల్యాండ్ స్కాం కి సంబంధించి ఆధారాలు విడుదల.ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి భూములు కొట్టేసిన క్రమాన్ని బయటపెడుతూ ఆధారాల విడుదల. 180 ఎకరాల ఇటీనా భూములు కాజేసిన బెంజ్ మంత్రి.కమర్షియల్ ల్యాండ్ గా ఉన్న భూమిని వ్యవసాయ భూములుగా చూపి తన కుటుంబం పేర రిజిస్ట్రేషన్ చేయించిన



VIలో



రాష్ట్రంలో దొంగలు పడ్డారు: యనమల రామకృష్ణుడు

9లో



పోలీసుల బాధ్యతారాహిత్యం: భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

XIలో

చైతన్యరథం

# ఆదోని నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం

**అడుగడుగునా యువనేతకు జన నీరాజనం**
**నేడు 1000 కి.మీ. మైలురాయికి చేరనున్న యువగళం**



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 76వరోజు (గురువారం) ఆదోని అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రవేశించింది. చినపెండేకల్ వద్ద ఆదోని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ మీనాక్షి నాయుడు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎదురేగి



పెద్దఎత్తున యువనేతకు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. మహిళలు యువనేతకు నీరాజనాలు పట్టగా, యువకులు బాణాసంచా కాలుస్తూ డప్పు శబ్ధాలతో



హోరెత్తించారు. పెదపెండేకల్ శివారు ఎర్రచెరువువంక వద్ద ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లిన లోకేష్ పారతో మట్టితవ్వి కూలీల కష్టాలు తెలుసుకున్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనిచేస్తే ఇచ్చే రూ.150రూపాయల కూలీ పెరిగిన ధరలవల్ల



ఏమూలకు సరిపోవడంలేదని, కూలీ పెంచేలా ప్రయత్నించాలని కోరారు. అనంతరం ఆరేకల్లులో వాల్మీకి సామాజికవర్గీయులు యువనేతను కలిసి తమను ఎస్టీల్లో చేర్చాల్సిందిగా కోరారు. ఆరేకల్లులో గత ప్రభుత్వంలో రూ.7కోట్లతో పనులు ప్రారంభించగా, వైసిపి వచ్చాక నిలిపివేసిన ఉర్దూ ఐటిఐ రెసిడెన్షియల్ కాలేజి వద్ద సెల్ఫీ



దిగిన లోకేష్... కొత్తపనులు చేపట్టడం చేతగాదు. పాతపనులు కూడా పూర్తిచేయడం రాని దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. భోజనవిరామ సమయంలడో నాగలాపురం వద్ద యువతతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న లోకేష్ టిడిపి అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు తెచ్చి కర్నూలు జిల్లాలో వలసలను నివారిస్తామని భరోసా ఇచ్చారు. 77వరోజున (శుక్రవారం) ఆదోనిలోని అడిగుప్పక్రాస్ వద్ద యువగళం పాదయాత్ర 1000 కి.మీ. మైలురాయిని చేరుకోనుంది.



**యువనేత ఎదుట వ్యక్తమైన అభిప్రాయాలు:**
గ్రామం కోసం రూ.8 లక్షలు సొంత డబ్బు ఖర్చు చేశా!
-జి.సుధాకర్, ఎమ్.డి.హళ్లి గ్రామం, హొలగుంద మండలం



25 ఏళ్ల వయసులో సర్పంచ్ గా గెలిచా. చదువుకున్న వ్యక్తినని నన్ను ప్రజలు సర్పంచ్ ని చేశారు. కానీ గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం



లేదు. పంచాయతీ ఖాతాలో పడిన రూ.40 లక్షలు విద్యుత్ బకాయిల కింద ప్రభుత్వం లాక్కుంది. మరో రూ.10 లక్షలు పడతాయి అవికూడా స్వచ్ఛభారత్ కార్మికులకు చెల్లించాలి, వారికి ఏడాది నుండి జీతాలు ఇవ్వలేదని అధికారులు చెప్తున్నారు. నీటిబోర్లు, పారిశుధ్యం, విద్యుత్ దీపాలు వంటి మౌళిక సదుపాయాలకు రూ.8లక్షలు సొంత డబ్బును ఖర్చు చేశా. గ్రామస్తులకు



నా మొహం చూపించాలంటే సిగ్గుగా ఉంది. వారు చెప్పిన సమస్యలు తీర్చలేకపోతున్నందుకు బాధేస్తోంది.

ఒంటరి మహిళను..పెన్షన్ లేదు..ఇల్లూ లేదు
-మంగళం నాగేంద్రమ్మ, చిన్నపెండేకల్
నా భర్త నన్ను వదిలి మరో పెళ్లి చేసుకున్నాడు. నాకు ఒక కూతురు ఉంది. ఒంటరి మహిళ పెన్షన్ కోసం అప్లై చేస్తే ఇవ్వడం లేదు. నా కూతురును 10వ తరగతి వరకు చదవించి మాన్పించాను. నాకు సొంతంగా పొలం, ఇల్లు కూడా లేదు. నెలకు రూ.వెయ్యి ఇచ్చి అద్దె ఇంట్లో ఉంటున్నా. కూలీ పనులు చేస్తే వచ్చే డబ్బు పూటగడుపుకునేందుకు సరిపోతుంది. బతుకు బండి లాగడం కష్టంగా ఉంది.

**మైనారిటీలపై ఎందుకంత కక్ష జగన్ రెడ్డీ?!**
రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలపై జగన్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు సాక్షీభూతం... అర్ధంతరంగా నిలచిపోయిన ఈ కళాశాల నిర్మాణం. ఆదోని నియోజకవర్గం ఆరేకల్లులో ప్రభుత్వ మైనార్టీ ఉర్దూ ఐటీఐ రెసిడెన్షియల్ కాలేజీకి టీడీపీ ప్రభుత్వం హయాంలో రూ.7 కోట్లు నిధులు కేటాయించి, నిర్మాణపనులు కూడా ప్రారంభించాం. వైసిపి ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లుగా ఈ నిర్మాణాలను అంగుళం కూడా ముందుకు సాగనీయకుండా పాడుబెట్టారు. కొత్తగా పనులు చేపట్టడం ఎలాగూ చేతగాదు... గతంలో ప్రారంభించిన పనులైనా పూర్తి చేయలేని దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటూ లోకేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# సంపన్నులుగా పేదలు.. అగ్రగామిగా తెలుగుజాతి





(మొదటిపేజి తరువాయి)

చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఐడియాలజీ కాన్సెప్ట్ ను చంద్రబాబు నాయుడు వేదికపై సాదారణ మహిళలు, పిల్లలతో కలిసి విడుదలచేశారు. పేదవాడికి అండగా, నిరుపేదకు తోడుగా ఉండాలన్నదే నా సంకల్పం. నేను చేసే పనులు, నా ఆలోచనలు నాకోసం కాదు. ప్రజల బాగు, వారి భవిష్యత్ కోసమే. విజన్ 2020 వల్లనే హైదరాబాద్ నగరం నేడు ధనికులు ఎక్కువగా ఉన్ననగరాల్లో ప్రపంచంలో 65వస్థానానికి  వచ్చింది? అని చంద్రబాబు అన్నారు. పేదలు కోటీశ్వరులు కాకూడదా? జగన్ ఒక్కడే కోటీశ్వరుడు కావాలా? వైసీపీ దొంగలు చెప్పే మాయమాటలు నమ్ముతారా? సంపదసృష్టించి, దాన్ని అందరికీ సమానంగా పంచాలన్న నా ఆలోచనలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. గతంలో జన్మభూమి అనే కార్యక్రమం ద్వారా సొంత గ్రామాలను అభివృద్ధి చేసుకున్నామని, ఇప్పుడు ప్రణాళికా బద్ధంగా పనిచేయడం ద్వారా ప్రజల జీవితాలను సమూలంగా మార్చవచ్చు అని చెప్పారు. సంపన్నులు తమ కుటుంబ సభ్యులకు, తోటి వారికి మెంటార్ గా నిలవడం ద్వారా, తగు సాయం చేయడం ద్వారా వారిని ధనికులుగా మార్చి జీవితాల్లో మార్పు తీసుకురావచ్చ న్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం నిర్మించేందుకు తాను పనిచేస్తానని. దీని కోసం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక పాలసీలు రూపొందిస్తాను అని చంద్రబాబు చెప్పారు. విజన్ 2020 అని చెప్పిన సమయంలో దాన్ని అంతా హేళన చేశారని, కానీ కళ్ల ముందు ఆ ఫలితాలు ఇప్పుడు మనం చూస్తున్నాం అన్నారు. అదే విధంగా ఒక ఐడియాలజీతో, ప్రణాళికతో పనిచేయడం ద్వారా పేదలను ధనికులను చేస్తాను అని చంద్రబాబు వెల్లడించారు. టెక్నాలజీ ద్వారా కుటుంబం ఒక యూనిట్ గా తీసుకుని వారి జీవితాల్లోమార్పులు తెస్తాము అని ప్రకటించారు. దేశ విదేశాల్లో ఉన్న వారు తమ వారిని పైకి తెచ్చేందుకు తమ వంతు సాయం చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం పరంగా తాను చేసేది చేస్తాము అని చెప్పారు. తాను తీసుకున్న సంకల్పం నెరవేర్చేందుకు ప్రపంచంలో ఉన్న తెలుగు వారు అంతా మద్దతు ఇవ్వాలని కోరారు. మహిళలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు తన మనోభావాలు పంచుకున్నారు. మహిళలు తెలివితేటలు, పట్టుదల, పనితీరులో మగవారికి ఏమాత్రం తీసిపోరు, వారుకూడా మగవారితో సమానంగా ఆర్థికంగా ఉన్నతస్థానంలో ఉండాలనే డ్వాక్రా సంఘాలు ఏర్పాటుచేశాను. ఐటీరంగంలో యువతులు యువకులతో సమానంగా దూసుకెళ్తున్నారు. ఆనాడు తాను నాటిన మొక్క నేడుమహావృక్షమై, ఐటీఫలాలను ప్రపంచానికి అందిస్తోంది. ప్రపంచంలోని తెలుగువారు అందరూ ఈ గడ్డ రుణం తీర్చు కోవాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబు చెప్పారు. మీతోపాటు, సమాజం, రాష్ట్రం బాగుకు ఉపయోగపడే సలహాలు సూచనలు ఇవ్వాల ని అక్కచెల్లెమ్మలను కోరుతున్నాను. మీరుచెప్పే వాటిపై ఆలోచించి, సరికొత్తగా ఆలోచన చేస్తానాన్నారు. కష్టాలు, బాధలు అధిగమిస్తూ అందరితో సమానంగా పైకిరావాలని, తనకుటుంబాన్ని సంతోషంగా చూసుకోవాలని భావించే మహిళలకు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుం ది. డ్రైవర్ కుటుంబానికి ఈప్రభుత్వం అమ్మఒడి నిలిపేసింది. కుటుంబపోషణకోసం అప్పుచేసి కారుకొంటే, అది ఉందని ప్రభుత్వ పథకాలు ఆపేస్తారా? అని ప్రశ్నించారు. స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టకముందు పరిస్థితి ఎలాఉండేదో, ఆ మహానుభావుడు వచ్చాక రాజకీయాలు ఎలా మారాయో అందరూ తెలుసుకోవాలి. పేదలు పస్తు ఉండకూడదనే కిలోబియ్యం రూ.2లకు అందించిన గొప్పవాడు ఎన్టీఆర్. పక్కా ఇళ్లనిర్మాణం, పేదలకు జనతావస్త్రాలు, రైతులకు ఉచిత విద్యుత్ వంటివి అందించిన సంస్కరణవాది ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.

ఆర్థికసంస్కరణలు అమలుచేస్తే జాతికి మేలుజరుగుతుందని భావించి, నేను వచ్చాక రాష్ట్రస్థాయిలో వాటిని అమలుచేశానని చెప్పారు.

ప్రపంచంలోనే ఎక్కువజనాభా ఉన్న భారతదేశంలో 1998 టైమ్ లో మంచిరోడ్లు లేవని నాటి ప్రధాని వాజ్ పేయ్ గారికి చెప్పాను. డబ్బులేకుండా రోడ్లు ఎలా వేస్తారని ఆయన అన్నారు. ప్రజలే రోడ్లు వేయించుకుంటారు. ప్రభుత్వం తరుపున ఎంతఇస్తారో ఇవ్వండి అనిచెప్పి, దేశవ్యాప్తంగా అన్నినగరాలు, ప్రధాన పట్టణాలను అనుసంధానిం చేలా పెద్దరోడ్ల నిర్మాణాన్ని చేపట్టేలా చేశాను. అది సంస్కరణల ఫలితమే అని చంద్రబాబు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో అనేక సంస్కరణలకు నాందిపలికాను. హైటెక్ సిటీ నిర్మించి సైబరాబాద్ నగరావిష్కరణకు బీజంవేశాను. డబ్బులు లేవంటే 5 వేలఎకరాలు సేక రించి, ప్రైవేట్ వారికి అప్పగిస్తే, దేశం గర్వించే విమానాశ్రయం ఆ నగరం సొంతమైంది. జీనోమ్ వ్యాలీని ఏర్పాటుచేశాను. దానినుంచే ప్రపంచం మొత్తానికి కరోనా వ్యాక్సిన్ తయారైంది. 167 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వేయించాము. జంటనగరాల్లోని రోడ్ల ను వెడల్పు చేయించాను.

సాంకేతిక విప్లవంలో భాగంగా తాను సెల్ ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారు. ఇప్పుడు సెల్ ఫోన్ లేకుండా ఒక్కరైనా ఉన్నారా? భార్యలేకపోయినా ఉండగలరేమో గానీ సెల్ ఫోన్ లేకుండా ఉండలేరు. సెల్ ఫోన్ తోనే అన్నిపనులు చక్కబెట్టుకుంటు న్నారు. ఇక్కడే ఉండి మీఇంట్లోని ఏసీని ఫోన్ తోనే ఆఫ్ చేస్తున్నారు. ఐటీ సాంకేతిక తను అన్నివర్గాలకు చేరువచేశాను అని వివరించారు. పుట్టుకతో అందరూ సాధారణమనుషులే. సాధారణ కుటుంబంలో పుట్టిన ఎన్టీఆర్ అసాధారణ స్థాయికి ఎదిగారంటే ఆయన పడినకష్టం. ఆయన పట్టుదల, కృషి. విజయవాడలో పాలు అమ్ముతూ, తనకుటుంబాన్ని పోషించుకున్నారు. పాలుఅమ్ము తూనే చదువుకున్నారు. అలాంటి వ్యక్తి సినీరంగంలో, రాజకీయాల్లో చరిత్ర గర్వించేలా ఎదిగారు. మనఅందరి గుండెల్లో దైవంలా కొలువయ్యారు అని చంద్రబాబు చెప్పారు. ఈనెలలోనే ఎందరోమహానుభావులు పుట్టారు. అంబేద్కర్ మహానుభావుడు అడుగడుగునా అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లారు కాబట్టే, దేశానికే ఆదర్శంగా నిలిచారు.

బాబూ జగజ్జీవన్ రామ్ పుట్టింది కూడా ఈనెలలోనే. సాధారణకుటుంబంలో పుట్టి దేశం గర్వించే నాయకుడయ్యారు. ఎస్సీఎస్టీల సంక్షేమానికి పాటుపడ్డారు. మహాత్మాజ్యోతిరావు పూలే గొప్ప సంస్కరణవాదిగా పేరుప్రఖ్యాతులు పొందారు. చరిత్రలో ఆయనస్థానం చాలా ప్రత్యేకం. వెనుకబడిన వర్గాలకోసం ఎంతో శ్రమించారు అని తెలిపారు.

### జీవితాల్లో మార్పుకో శ్రమిస్తా

నేను కూడా చాలాపేద కుటుంబంలోనే పుట్టాను. చిన్నప్పుడు నడిచివెళ్లే  ప్రాథమిక విద్యను పూర్తిచేశాను. వాగులు, వంకలు దాటివెళ్లి హైస్కూలు చదువు పూర్తిచేశాను. వ్యవసాయకుటుంబంలో పుట్టిన నేను ఇన్నిసంస్కరణలు చేస్తానని అనుకోలేదు. మీ జీవితాల్లో మార్పులు తేవడంకోసం ఎప్పుడూ నిత్యనూతనంగా ఆలోచిస్తుంటాను అని చంద్రబాబు ప్రకటించారు. రాజకీయాల్లో ఉండే నేను ఆలోచించాల్సింది నానిర్ణయాలు, పరిపాలన, దూరదృష్టి తో ప్రజలకు ఏం మంచి జరుగుతుంది అని. ప్రభుత్వపాలసీలు అనేవి చాలాబలమైనవి. నాకు ఎందుకు అనుకొని మాములుగా అధికారం అమలుచేసి ఉంటే, హైదరాబాద్ కూడా సాదాసీదా నగరంగానే ఉండేదన్నారు. 2020 నాటికి సమైక్య ఆంధ్రప్రదేశ్  ఎలా ఉండాలో ఆలోచించాను. ఆనాడు నాఆలోచన తప్పుపట్టిన వారే ఇప్పుడు సిగ్గుపడుతున్నారు. ఎన్నిచేసినా 2004లో నేనుఓడి పోయాను. అలానే 2019లో ఓడిపోయాను. ఓటమితో బాధలేదు. కానీ నేనుచేసిన పని, నాఆలోచనల నుంచి పుట్టినవి కళ్లముందు కనిపిస్తుంటే కలిగే ఆనందం మాటల్లో వర్ణించలేను. ఐటీని తీసుకొచ్చాను కాబట్టే నేడుప్రపంచంలో తెలుగువారు గొప్ప స్థానాల్లో వున్నారని చెప్పారు. కోటి 20లక్షలమంది ఉన్న జ్యూయిష్ లను (ఇజ్రాయెలీస్) హిట్లర్ చాలా ఇబ్బందులు పెట్టాడు. వారు బాగా రాటుదేలిపోయారు. అందరూ ప్రపంచమంతా చుట్టి, విపరీతంగా సంపాదించి, ఇప్పుడు అగ్రస్థానంలోఉన్నారు. అలానే తెలుగువారు ప్రపంచంలోనే నంబర్ 1 గా ఉండాలి. తెలుగుజాతి నంబర్ 1స్థానంలో ఉండాలి. దానివల్ల నాకు ఏమి లాభంలేదు. కానీ నా ఆత్మకు సంతృప్తి కలుగుతుంది అని పేర్కొన్నారు. కొంతమంది  ఇప్పటికీ దినసరివేతనం రూ.150తోనే బతుకుతున్నారు. వారిగురించి ఆలోచించాలి.  పేదవాడికి అండగా ఉండాలి. నిరుపేదకు తోడుగా ఉండాలన్నదే నా సంకల్పం.

ఆర్థికఅసమానతలు లేని సమాజంకోసం రాత్రింబవళ్లు పనిచేస్తాను. ప్రతి ఒక్కరినీ సంపన్నుల్ని చేయాలి. అందరికీ సమానఅవకాశాలు ఉండాలని రాజ్యాంగం చెప్పిందన్నారు. సంపద సృష్టించాలి..అది అందరికీసమానంగా అందాలి. తెలివైనవారు ముందుకెళితే, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, ఇతరత్రా కారణాలతో చాలామంది వెనుకపడిపోతు న్నారు. అలాంటివారిలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు, అగ్రవర్ణాల వారు ఉన్నారు. అవన్నీ పోవాలనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.

III లో



# సంపన్నులుగా పేదలు.. అగ్రగామిగా తెలుగుజాతి





II (తరువాయి)

**కుటుంబం ఒక యూనిట్ గా**

కుటుంబం ఒక యూనిట్. ఇంట్లోని మనుషులు, వారికి ఉండే వనరులు, సామర్థ్యమే ఆస్తి. పొలాలు, ఆస్తులు లేకపోయినా వారి ఆదాయం పెరగాలి. సాధారణ డ్రైవర్ కూతురు పుష్ప తనకు అమ్మఒడి ఇవ్వలేదని చెబితే ఆశ్చర్యపోయాను. ఆ పాపను డాక్టర్నో ఇంజనీర్నో చేయలేమా? ఆ పాప బాగా చదివి ఉన్నతస్థానానికి వెళ్తే, ఆమె తరువాత మరో 10మందిని చదివిస్తుంది. జన్మభూమి పేరుతో ఇచ్చిన పిలుపు నకు స్పందించి గతంలో దేశవిదేశాల్లోని తెలుగువారు సమాజనిర్మాణంకోసం శ్రమిం చారు అని చంద్రబాబు వివరించారు. అదే ఆలోచన ఇప్పుడు చేస్తున్నాను. ఒకరు ఒకరికంటే ఎక్కువమందిని పైకి తీసుకొచ్చేందుకు



ముందుకురావాలి. అదే నాసంకల్పం. ఒకరోజులోనో.. ఒకనెలలోనే కాకుం డా పద్ధతిప్రకారం అందరినీ ఆదుకోవాలి. త్వరలోనే కొత్త ఆలోచనకు శ్రీకారం చుడుతున్నాం. నేనే మీ ఇంటికి వచ్చి మీకు సాయంచేయడం. తరువాత మీరుచెప్పింది చేశానోలేదో నాకు బ్రీఫింగ్ వచ్చేలా కొత్త టెక్నాలజీని తయారుచేయమని చెప్పాను. దాన్నే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అంటున్నాం అని తెలిపారు. ప్రపంచంలో తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలి. అలానే తెలుగుదేశం ఎక్కడున్నా తెలుగువారికోసం, తెలుగుజాతికోసమే పనిచేస్తుంది. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరూ ఒక్కతాటిపై నిలవాలి. మతమనేది కేవలం ఒకనమ్మకం. కులం అనేది సమాజంలో సంభవించిన మార్పులనుంచి పుట్టింది. ఏ కులం కూడా ఆ కులాన్ని ఉద్ధరించదు. కులనాయకులు మాటలుచెబుతారుగానీ ఎలాంటి సాయం చేయ రు. ఎవరినీ ఆదుకోరు అని చెప్పారు.

విద్యార్థినాయకుడిగా ఉన్నప్పుడే ఎడ్లబళ్లతో మాఊరికి రోడ్డు వేయించాను. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అమెరికాలో ఉండేవారితో మాట్లాడాలంటే ఎంతబిల్లు వస్తుం దో అని భయపడేవాడిని. సెల్ ఫోన్ వచ్చాక ప్రపంచంలో ఎక్కడున్నవారితో ఎప్పుడై నా, ఎంతసేపయినా మాట్లాడుకుంటున్నాం. కరెంట్ తో నడిచే కార్లు వచ్చాయి. డ్రైవర్ లెస్ కార్లు కూడా వచ్చేశాయి. కారెక్కి దానికి ప్రోగ్రామ్ ఫిక్స్ చేస్తే, అదే దారి వెతుకు తూ మిమ్మల్ని గమ్యస్థానానికి చేరుస్తుంది. అదంతా సాంకేతికత గొప్పతనమేనన్నారు. అలాంటి సాంకేతికతతోనే పేదరికాన్ని రూపుమాపగలం. దేశవిదేశాల్లో ఉన్నత స్థానా ల్లో ఉన్న తెలుగువారు పుట్టిన గడ్డకోసం పనిచేయాలి. తమవారిని ఆదుకోవడానికి ముందుకు రావాలి. దానికోసం ప్రభుత్వం నుంచి కూడా చేయాల్సింది చేస్తాను. అందరితో కలిసి పనిచేస్తాను అని ప్రకటించారు.

రాష్ట్రపునర్నిర్మాణంలో, పేదరికం రూపుమాపడంలో కూడా ఆడబిడ్డల్నే ముందు పెడతాను. వారు ఏపనైనా చిత్తశుద్ధితో, అంకితభావంతో చేస్తారు. రాష్ట్రానికి, దేశానికి ఆర్థికమంత్రి



ఎంతముఖ్యమో, కుటుంబంలో ఆడబిడ్డలు కూడా అంతే ఆర్థికవ్యవహారా లు చక్కబెట్టగలరన్నారు.

**అదే సంకల్పం**

పేదవాడిని సంపన్నుడిని చేయాలన్న నా ఆశ అత్యాశా? పేదల్ని ధనికులతో సమానంగా ఉండేలా చూడటం సాధ్యమని మీరు నమ్ముతారా? నేను చెప్పేది నమ్ము తారా? వైసీపీ దొంగలుచెప్పేది నమ్ముతారా? వారు మాత్రమే కోటీశ్వరులు అయ్యేలా వైసీపీ దొంగలు ఆలోచిస్తారు. పేదవాళ్లు కోటీశ్వరులు కాకూడదా.. జగన్ ఒక్కడే కోటీ శ్వరుడు కావాలా? పేదల ముఖాల్లో ఆనందం చూడటమే నా సంకల్పం. ప్రతి కుటుం బం సంతోషంగా జీవించాలన్నదే నా సంకల్పం అని చంద్రబాబు చెప్పారు. నాకుండే వ్యసనం ప్రపంచంలోని తెలుగువారు అందరూ ఆనందంగా ఉండాలన్నదే. ప్రపంచంలోనే తెలుగుజాతి కమ్యూనిటీ నంబర్ 1 స్థానంలో ఉండాలి. అప్పుడే నాలో జోష్ వస్తుంది. తెలంగాణకు ఆంధ్రాకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని హరీశ్ రావుఅన్నాడు. నా ఆలోచనల నుంచి పుట్టిన వాటిని అక్కడ ఎవరూ విధ్వంసం చేయలేదు. అది సంతోషించాల్సిన విషయం. నేను ప్రారంభించిన పథకాలు, నిర్మా ణాల్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా కొనసాగించాడన్నారు. ఇక్కడేం జరుగుతోంది. ప్రజలసంపద, కొన్నిలక్షలకోట్ల సంపద అమరావతిని బూడిద లోపోసిన పన్నీరుగా మార్చాడు. పోలవరం పూర్తిచేయాలనుకున్న ఆలోచనను ఆది లోనే చిదిమేశాడు. రాయలసీమకు నీళ్లుఇస్తే, అక్కడ వ్యవసాయం, పారిశ్రామిక రంగం



రెండూ బ్రహ్మాండంగా వెలిగేవి. అమ్మఒడి ఇస్తే ప్రజల సమస్యలు తీరుతాయా? అని ప్రశ్నించారు. నేను ఇళ్లనిర్మాణంపై సెల్ఫీఛాలెంజ్ విసిరితే జగన్మోహన్ రెడ్డి ఎగతాళి చేశాడు. ఇప్పుడు తనకు అమ్మఒడి ఇవ్వలేదన్న చిన్నారిపుష్ప ఫోటోతో జగన్ కు సెల్ఫీ ఛా లెంజ్ విసురుతాను. ఏసమాధానం చెబుతాడు? ఎవరిపైనా నాకు కోపం, ద్వేషం ఉం డవు. ప్రజలపై అభిమానం, ప్రేమ తప్ప. నా సంకల్పం సాకారం కావడానికి ప్రపం చంలోని తెలుగువారు అంతా సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోని తెలుగువారు, అందరికంటే మిన్నగా రాణించి, అన్నివర్గాల్లో నంబర్ 1గా ఉండాలన్నది నా తొలిసంకల్పం అయితే, రాష్ట్రంతోపాటు, ఇతరరాష్ట్రాల్లోని పేదలు కోటీశ్వరులు కావాలన్నది రెండోసంకల్పం. ఆ రెండు సాధించేలా అందరూ నాకు సహకరించాలి. అదే నా కోరిక అని వెల్లడించారు. IV శ



# సంపన్నులుగా పేదలు.. అగ్రగామిగా తెలుగుజాతి





III (తరువాయి)

**మహిళల ప్రశ్నలు .. చంద్రబాబు సమాధానాలు**

**ప్రశ్న 1: ప్రైవేట్ రంగంలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంపై మీ అభిప్రాయం ఏమిటి?**

జవాబు : రాష్ట్రంలో మొట్టమొదటిసారి మహిళలకు రిజర్వేషన్లు కల్పించి వారిసాధికారతకోసం పనిచేసింది తెలుగుదేశంపార్టీనే. స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు రాజకీయాల్లో మహిళలకు 8శాతం రిజర్వేషన్లు





కల్పించారు. ఆస్తిలో మహిళలకు సమానహక్కు కల్పించా రు. దీనికి సంబంధించి ఎప్పుడో ఎన్టీఆర్ అమలుచేస్తే, కేంద్రం ఇప్పుడుచట్టం చేస్తోంది. ఉద్యోగాలు, కళాశాలల్లో యువతులకు నేను 33శాతం రిజర్వేషన్లు కల్పించాను. చట్టసభల్లో కూడా మహిళలకు 33శాతంరిజర్వేషన్లు సాధించేందుకు తెలుగుదేశం పోరాడుతుంది.

**ప్రశ్న-2 : ఎస్సీఎస్టీలపై రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై మీరేమంటారు?**

జవాబు : ఎస్సీ,ఎస్టీల కోసం పనిచేసింది తెలుగుదేశమే. ఇళ్లనిర్మాణంలో ఎస్సీ, ఎస్టీలకు 50శాతం కేటాయింపులు చేసింది ఎన్టీఆర్ గారు. నేను వచ్చాక అంటరానితనం నిర్మూలన కు జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి. ఎస్సీఎస్టీలకు స్వేచ్ఛ, సమానత్వాన్ని అందించాను. పున్నయ్య కమిషన్ 42ప్రతిపాదనలు చేస్తే అన్నింటినీ ఆమోదించాను. అంబేద్కర్ రాజ్యాం గం మనకు చెప్పింది.. అందరినీ సమానంగా చూడమని. ఎస్సీఎస్టీలకు సమాజంలో గౌరవం పెంచింది తెలుగుదేశంపార్టీనే. ఇప్పుడున్నప్రభుత్వం మాయమాటలతో ఎస్సీఎస్టీలను న మ్మించి, వారిఓట్లు కొట్టేసింది. ఎస్సీఎస్టీ మహిళలపై దాడులు, వేధింపులు ఎక్కువయ్యాయి. ఏ ఒక్కమహిళ కూడా ఈప్రభుత్వంలో ప్రశాంతంగా బతకడంలేదు. తప్పుచేసినవారు ఎవరై నా సరే వారిని కఠినంగా శిక్షించాల్సిందే. భవిష్యత్ లో ఏ ఆడబిడ్డకు అన్యాయం జరక్కుండా చూసేది తెలుగుదేశంపార్టీయేనని హామీ ఇస్తున్నా.

**ప్రశ్న-3 : మిమ్మల్ని సీఈవో సీఎం అంటారు. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు మీరు ఎలాంటి సహాయంచేయగలరు.. ఎంత తోడ్పాటు అందించగలరు?**

జవాబు : నేను ముఖ్యమంత్రి అయినప్పుడు పారిశ్రామికవేత్తలు చాలాతక్కువగా ఉండేవారు . ప్రతిఒక్కరూ ఎంటర్ ప్రెన్యూర్ కావాలని ఆలోచనచేశాను. అప్పుడప్పుడే పైకిరావాలనుకుం టున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్ని, పారిశ్రామికరంగంలోని దిగ్గజాలకు పరిచయం చేశాను . ఐటీ ఉద్యోగులు ఉద్యోగాలు చేయడం కాదు.. వారే ఉద్యోగాలివ్వాలని చెప్పాను. హైదరాబా ద్ మహానగరం ధనికులు ఎక్కువగా ఉన్ననగరాల్లో ప్రపంచంలోనే 65వస్థానంలో ఉంది. నా లెడ్జ్ ఎకానమీలో తెలుగువారు ముందున్నారు. పారిశ్రామికరంగంలో కూడా



ముందున్నారు.

**ప్రశ్న-4: ఉద్యోగుల డీఏపై మీరు ఆలోచించాలి సార్? మా తప్పుతెలిసొచ్చింది సార్.. భవిష్యత్ లో తప్పుచేయం. భవిష్యత్ లో మీరే నాయకులుగా ఉండాలిసార్. మీరు తప్ప ఎవరు వచ్చి నా రాష్ట్రానికి ఉపయోగంలేదు సార్.**



జవాబు : తప్పకుండా మీరుచెప్పిన దానిపై ఆలోచిస్తాను. ఉద్యోగుల గౌరవంకోసం పోరాడిం ది తెలుగుదేశం ప్రభుత్వమే. డబ్బులులేకపోయినా, రాష్ట్రం విడిపోయి ఆర్థికసమస్యలున్నా, ఉద్యోగులు ఇబ్బందిపడకూడదని తెలంగాణతో సమానంగా 42శాతం ఫిట్ మెంట్ఇచ్చాను. పీఆర్సీ పెంచాను. అదీ నాకు ఉద్యోగులపై ఉండే అభిమానం. మీకు న్యాయంచేస్తాను.

**ప్రశ్న-5 : రాష్ట్రంలోని నిరుద్యోగసమస్యను ఎలా పరిష్కరిస్తారు సార్?**

జవాబు : నిరుద్యోగసమస్య పరిష్కారంపై నీ అభిప్రాయం ఏమిటో చెప్పమ్మా. ప్రతి ఒక్కరూ కష్టపడి. సంపాదించే మార్గాలు చెబుతాను. వాటిని అందిపుచ్చుకోవడంలో మీరు ఎప్పుడూ ముందుండాలి.

**ప్రశ్న-6 : ఆడపిల్ల లేదని మీరు ఎప్పుడైనా బాధపడ్డారా? మీకు ఆడపిల్ల ఉంటే లోకేశ గారిలా రాజకీయాల్లో కొనసాగించేవారా? లేక వ్యాపార బాధ్యతలు అప్పగించేవారా?**

జవాబు : తప్పకుండా నాకుఒక ఆడపిల్ల ఉండి ఉంటే బాగుండేది. ప్రతి ఆడబిడ్డను నాసొంత బిడ్డగానే భావిస్తాను. మగపిల్లలతో సమానంగా ఆడవారు రాణిస్తారని నమ్ముతాను. ఒకప్పు డు ఆడపిల్లల్ని భారంగా భావించేవారు. అబ్బాయిల్ని చదివించి, అమ్మాయిలకు పెళ్లిచేసి పంపేవారు. మహిళలకు ఆర్థికస్వాతంత్రం లేకపోవడాన్నిచూశాను కాబట్టే, వారికాళ్లపై వారు నిలబడాలని డ్వాక్రాసంఘాలు ఏర్పాటుచేశాను.





# విద్యారంగాన్ని ప్రక్షాళన చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

పూర్తయిన వెంటనే ఉద్యోగాలు వచ్చేలా సిలబస్ ను మారుస్తాం. ఫీజు రీయింబర్స్ మెంట్ ను పునరుద్ధరించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తాం. వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్ రద్దు వల్ల ఫీజులు కట్టలేక కోర్సు పూర్తిచేసి. కాలేజీలోనే సర్టిఫికెట్లు వదిలేసిన విద్యార్థులకు టిడిపి అధికారంలోకి వచ్చాక కాలేజీలకు వన్ టైమ్ సెటిల్మెంట్ కింద ఫీజులు కట్టి సర్టిఫికెట్లు ఇప్పిస్తామని వెల్లడించారు. జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా ఉన్న ఏపీని. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశాడని విమర్శించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ఆదోని నియోజకవర్గం నాగలాపురంలో యువతతో ముఖాముఖి సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన ఏ హామీని జగన్ అమలు చేయలేదు. యువత ప్రశ్నిస్తారనే భయంతో పరదాల చాటున. పోలీసులను అడ్డుపెట్టుకుని తిరుగుతున్నాడన్నారు.

**100వరోజు యువత మేనిఫెస్టో ప్రకటిస్తాం**

నా పాదయాత్రలో ప్రతి 100 కిలోమీటర్లకు నేను ఓ హామీ ఇస్తున్నా. నా పాదయాత్ర 100వ రోజు యువతకు సంబంధించిన మ్యానిఫెస్టోను విడుదల చేయబోతున్నాం అని లోకేష్ ప్రకటించారు. చంద్రబాబు ఉద్యోగాలు కల్పించేదానిపై దృష్టి పెడతారు. జగన్ కమీషన్లు, వాటాల కోసం ఆశపడతాడు. చంద్రబాబు పాలనలో 6లక్షల ఉద్యోగాలు వచ్చాయి. జగన్ వచ్చాక 100కు పైగా పరిశ్రమలు రాష్ట్రం నుండి పారిపోయాయి. ఏపీ అభివృద్ధి కేవలం తెలుగుదేశం పాలనలోనే జరిగింది. వైసీపీ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టింది. హైదరాబాద్ లో చంద్రబాబు ఐటీని ప్రోత్సహించడం వల్ల నేడు ఐటీ హబ్ గా వెలుగొందుతోంది. జగన్ మరోసారి గెలిస్తే దక్షిణభారత దేశ బీహార్ గా ఏపీ మారుతుంది. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి దోచుకునే పనిలోనే ఉన్నాడు జగన్. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. మీ ఓటే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఎవరు గెలిస్తే మీకు భవిష్యత్తు ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. జీఎస్టీ కలెక్షన్ లో మనం ఒరిస్సా కంటే వెనుకబడి ఉన్నాం. దీనికి కారణం సైకో జగన్. వైసీపీ ఐదేళ్ల పాలనలో మన రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కిపోయింది. మరోమారరు వైసీపీ మాయమాటలు వింటే ఈ రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరని లోకేష్ చెప్పారు.

**కర్నూలుకు పరిశ్రమలు తెస్తాం**

ఉమ్మడి కర్నూలు జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మిస్తాం. కర్నూలు నుండి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే విధానానికి ఫుల్ స్టాప్ పెడతాం. ఐటీ ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ కు వెళ్లకుండా ఏపీలోనే ఉద్యోగాలు చేసేలా ఐటీ కంపెనీలను తెస్తాం. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తాం. యువతకు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. నిరుద్యోగులకు ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. మహిళల భద్రతకు కావాల్సిన చర్యలు చేపడతాం. చిన్న నాటి నుండే పాఠశాలల్లో మహిళల పట్ల గౌరవం, మర్యాద అలవడేలా పాఠ్యాంశాలు రూపొందిస్తాం. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే మరణమే శరణమనేలా చట్టాలను కఠిన తరం చేస్తాం అని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో దిశ చట్టం పేరుతో మహిళలను మోసం చేస్తున్నారు. దిశ చట్టం లేకుండానే పోలీసు స్టేషన్లు. వాహనాలు తిప్పుతున్నారు. యాప్ తో మహిళల కళ్లు కప్పుతున్నారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలకు పాల్పడిన వారు దర్జాగా బెయిల్ పై వచ్చి రోడ్లపై తిరుగుతున్నారుఅని ఆరోపించారు.

**కటింగ్ మాస్టర్ జగన్**

విద్యా దీవెన, వసతి దీవెన పథకాలతో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని జగన్ రెడ్డి కట్ చేశాడు. జగన్ ఓ



కటింగ్ మాస్టర్ అని లోకేష్ విమర్శించారు. పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్, విదేశీవిద్య, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్ పథకాలను కూడా కట్ చేశాడు. కటింగ్ మాస్టర్ జగన్ మెగా డీఎస్సీ హామీని కూడా కట్ చేశాడు. 2019 ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలన్నింటినీ జగన్ రెడ్డి గాలికొదిలేశాడు. పాఠశాలలను మెర్జ్ చేసి. ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలు లేవని చెప్పాడు. మేం అధికారంలోకి వచ్చాక విద్యావిధానాన్ని ప్రక్షాళన చేస్తాం. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తాం. ప్రతియేటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తాం. గత ప్రభుత్వంలో అన్ని జిల్లాలను సమాంతరంగా పరిశ్రమలు పెట్టి అభివృద్ధి చేశాం. అభివృద్ధి వికేంద్రీకరణను తెలుగుదేశం ప్రభుత్వంలో చేసి చూపించాం. గతంలో కర్నూలుకు మేం మెగాసీడ్ పార్క్ తెస్తే, వైసీపీ ప్రభుత్వం దాన్ని తరిమేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**జగన్ కు జైలు తప్ప అభివృద్ధి తెలీదు**

జగన్ రెడ్డికి జైలు బతుకు తప్ప అభివృద్ధి తెలియదు. నేడు మళ్లీ వాళ్ల కుటుంబం చంచల్ గూడ జైలుకు వెళ్లే పనిలో బిజీగా వున్నారని లోకేష్ చెప్పారు. ఏ కార్పొరేషన్ కు జగన్ నిధులు ఇవ్వలేదు. స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు నిర్వహించలేదు. మేం అధికారంలోకి వచ్చాక ప్రతి యేటా జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. గ్రూపు పరీక్షలన్నీ నిర్వహిస్తాం. ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. మేం గతంలో ఐటీఐ కాలేజీ తెస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం సిబ్బందిని ఇచ్చే పరిస్థితి లేదు. మేం అధికారంలోకి ఐటీఐ కాలేజీ ఏర్పాటుచేస్తాం. జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. వ్యవస్థలను భ్రష్టుపట్టించాడు. జగన్ పాలనలో యువత భవిష్యత్తును సర్వనాశనం చేశాడు. యువత భవిష్యత్ కోసమే నేను యువగళం పాదయాత్ర ప్రారంభించినట్టు తెలిపారు.

**యువత హక్కుల కోసం పోరాడాలి**

యువత తమ హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడాలి అని లోకేష్ పిలుపునిచ్చారు. నా పాదయాత్రలో కూడా ప్రభుత్వం నాపై అనేక విధాలుగా నిర్బంధాలు విధించడం ప్రారంభమైంది. అయినా నా పోరాటం ఆగలేదు. చివరకు ప్రభుత్వమే వెనక్కి తగ్గింది. సైకో నుండి మనకు స్వాతంత్ర్యం రావాలి. దానికోసం మనం పోరాడాలి. జగనోరా వైరస్ కు మన ఓటే వ్యాక్సిన్. విద్యార్థులు, యువత ఒక్కటై టీడీపీని గెలిపించాలి. కార్పొరేషన్ల ద్వారా ఒక్క సబ్సిడీ లోన్ ఇవ్వలేదు. అలాగే ఇన్నోవా, జేసీబీ, ఆటోలు ఏమీ ఇవ్వలేదు. పరిశ్రమల శాఖ మంత్రి ఒక్క పరిశ్రమను కూడా రాష్ట్రానికి తీసుకురాలేదు. పరిశ్రమల గురించి ప్రశ్నిస్తే కోడి-గుడ్డు అంటూ కాలాక్షేపం చేస్తున్నాడు. జగన్ హయాంలో స్టడీ సర్కిళ్లను కూడా రద్దు చేశాడు. చంద్రబాబు పాలనలో యువతకు అవకాశాలు కల్పించాలని భావించి అనేక పథకాలు అమలు చేశారు. మేం అధికారంలోకి వచ్చాక వాటిని పునరుద్ధరిస్తాం అని వెల్లడించారు.

**నెలకో తేదీ చెప్పి మోసగిస్తున్నాడు**

మన రాష్ట్రానికి గత నాలుగేళ్లుగా రాజధాని లేకుండా చేసిన వ్యక్తి జగన్. నెలకొక తారీఖు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాడు అని విమర్శించారు. చంద్రబాబు పాలనలో నాలుగేళ్లలో హైకోర్టు, సెక్రటేరియట్, అసెంబ్లీని నిర్మించారు. రాజధానిలో ఉద్యోగుల భవనాలను దాదాపు పూర్తిచేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక రాజధాని ఎక్కడో ఎవరికీ తెలియదు. ఎక్కడా ఒక్క ఇటుక కూడా వేయలేదు. మేం నిర్మించిన రోడ్లపైనే జగన్ తిరుగుతున్నాడు. కర్నూలు న్యాయ రాజధాని అన్నారు. కనీసం ఒక్క ఇటుకైనా వేశారా? అమరావతి, వైజాగ్ లలో దోచుకోవడం తప్ప, రాజధాని నిర్మాణాలు ఎక్కడా లేవు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ వస్తే మన రాజధాని అమరావతిగా ముందుకు దూసుకుపోతుంది. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి చాలా చరిత్ర ఉంది. సిద్ధార్థ ప్రైవేటు మెడికల్ కాలేజీని ఎన్టీఆర్ కష్టపడి ప్రభుత్వ రంగంలోకి తెచ్చారు. ఆ యూనివర్శిటీకి ఎన్టీఆర్ అని చంద్రబాబు పేరు పెట్టారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పేరు మార్చడం వల్ల దానికి వచ్చిన నష్టం ఏమీ లేదు. మేం అధికారంలోకి వచ్చాక డాక్టర్.ఎన్టీఆర్ వర్శిటీ పేరును పునరుద్ధరిస్తాం. స్టిక్కర్ల మోహన్ పేర్లకు స్టిక్కర్లు వేయడం తప్ప, ఎటువంటి అభివృద్ధి చేయడం లేదు. అబ్దుల్ కలా వ్యూ పాయింట్ కు జగన్ మార్చిన పేరును రద్దు చేసి పాత పేరునే పునరుద్ధరిస్తాం అని ప్రకటించారు.



**యువతతో ముఖాముఖిలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

మల్లిఖార్జున్: ఫీజు రీయింబర్స్ మెంట్ రావడం లేదు. ఫీజులు కట్టమని మేనేజ్ మెంట్ ఒత్తిడి చేస్తున్నారు. చేతి డబ్బులే కడుతున్నాను. మీరు వచ్చాక మాకు రీఎంబర్స్ మెంట్ ఇచ్చి ఆదుకోండి.

ముంతాజ్. ఆదోని: వైసీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ ఇస్తానని మోసం చేసింది. మీరు వచ్చాక మెగా డీఎస్సీ ప్రకటించండి.

రామరాజు. కర్నూలు: నేను గ్రూప్-2 కు గత నాలుగేళు గా ప్రిపేర్ అవుతున్నాను. కానీ నోటిఫికేషన్ ఇవ్వడం లేదు. మీరు వచ్చాక నోటిఫికేషన్ ఇవ్వండి.

గణేష్: ఆదోనిలో ఐటీఐ కాలేజీ లేదు. మీరు అధికారంలోకి వచ్చాక కాలేజీ ఏర్పాటు చేయండి.

హారిక: దిశ చట్టం. యాప్ వల్ల ఎక్కడా ప్రయోజనం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మహిళలకు భద్రత కల్పించండి.

సురేష్: జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక ఆదోని నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. మా గ్రామంలో విద్యార్థులకు రవాణా సౌకర్యం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక రవాణా, హాస్టల్ వసతులు ఏర్పాటు చేయండి.

అక్షితరెడ్డి. ఆదోని: నా ఇంటర్ పూర్తయ్యింది. మాకు డిగ్రీ కాలేజి లేదు. మేం పై చదువులు చదవాలంటే వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంది. ఉచిత విద్య అందే పరిస్థితి లేదు.

దినేష్, బీటెక్, ఆదోని: స్టార్టప్ కంపెనీలు పెట్టేందుకు వైసీపీ నుండి ప్రోత్సాహం లేదు. మీరు వచ్చాక ప్రోత్సాహకాలు అందించండి

నాగరాజు: నేను మెడికల్ కోడర్ జాబ్ చేస్తున్నాను. రాష్ట్రంలో మెడికల్ కోడింగ్ విధానం తక్కువగా ఉంది. మీరు మళ్లీ అధికారంలోకి వచ్చాక అవకాశాలు కల్పించండి.

మధు: విశాఖలో అబ్దుల్ కలాం వ్యూ పాయింట్ కు వైఎస్ఆర్ పేరు పెట్టారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు కూడా మార్చారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా మీరు ఎటువంటి చర్యలు తీసుకోండి.

# వైసీపీ పని అయిపోయింది.. మళ్ళీ గెలిచే అవకాశం లేదు





(మొదటిపేజి తరువాయి)

నాయుడు స్పష్టం చేశారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి మార్కాపురంలో జరిగిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. సభకు ముందు మార్కాపురం లో చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు అద్భుతమైన ప్రజాస్పందన లభించింది. మార్కాపురం జనసంద్రమైంది. బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి బంగాళా ఖాతంలో కలపాలి అని పిలుపునిచ్చారు. నాకోసం కాదు. ఈ రాష్ట్రం కోసం, పిల్లల భవిష్యత్ కోసం వైసీపీని ఓడించాలి అని ఆయనన్నారు. నేను సినిమా నటుడిని కాదు. ఇంతటి మీ స్పందన కంటే ఇకేం కావాలి. నేను కోరుకునేది మీ అభిమానం. నాకు ఇంతకంటే ఇంకేం కావాలి. నాడు నేను హైదరాబాద్ లో వేసిన ఫౌండేషన్ కారణంగానే నేడు అక్కడ మిలయనీర్లు వచ్చారు. ఎవరి కోసం హైదరాబాద్ అభివృద్ధి చేశాను. మీ కోసం కాదా? అని ప్రశ్నించారు. ఈ రోజు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు వారు కనిపిస్తున్నారు. మార్కాపురంలో ఒక సంకల్పం చేశాను. రాష్ట్రంలో పేదవారు లేని సమాజం తీసుకురావాలి అని నేను సంకల్పం తీసుకున్నాను అని చెప్పారు. నాడు టెలికాం సంస్కరణలపై నేను ఇచ్చిన నివేదికను నాటి ప్రధాని వాజ్ పేయి అమలు చేశారు. దీంతో టెలికాం రంగంలో పెను మార్పులు వచ్చాయి . నాడు విజన్ 2020 అని చెపితే నన్ను 420 అని కూడా విమర్శలు చేశారు. కానీ ప్రజల కోసం ఆవిమర్శలు భరించాను అని ఆయనన్నారు. పేదరికం లేని సమాజం చూడాలని నేడు సంకల్పం చేస్తున్నాను. పేదలను కోటీశ్వరులుగా తయారు చేసే బాధ్యత తెలుగు దేశం పార్టీ తీసుకుంటుందని వెల్లడించారు. 2014లో విభజన కష్టాల కారణంగా పెన్షన్ వస్తుందా? జీతాలు వస్తాయా? అని ఆందోళన చెందారు. కానీ నాడు 200 ఉన్న పెన్షన్ ను 1000 రూపాయాలు చేశాను.

ఉద్యోగులకు నాడు 42 శాతం పిఆర్ సి ఫిట్మెంట్ ఇచ్చాను. తెలంగాణలో రుణమాఫీ లక్ష చేస్తే, మనం 1.5 లక్షల రుణమాఫీ చేశాం అని చంద్రబాబు వివరించారు. జగన్ రైతుకు రూ. 7500 ఇచ్చి అదే పెద్ద సహాయం అని చెపుతున్నాడు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పడకేశాయి. రైతులకు గిట్టుబాటు ధరలు లేవు అని ఆవేదన వ్యక్తం చేశారు. వెలిగొండ పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలి అని చూశాను. 1996లో వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశాను. నాడు ఫారెస్టు క్లియరెన్స్ తెప్పించాను. అనుమతులు తెప్పించాను. 2014లో సిఎం అయిన తరువాత వెలిగొండ కోసం రూ. 1470 కోట్లు ఖర్చు చేశాను. ఇప్పుడు చెపుతున్నా. ఈ దద్దమ్మ ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయింది. మన అధికారంలోకి వచ్చిన తరువాత వెలిగొండను పూర్తి చేస్తాను అని ప్రకటించారు. నాడు మీరు ఒక్క చాన్స్ అని జగన్ అడిగితే ఏమారిపోయి ఓట్లు వేశారు. ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు అని సిఎం నుద్దేశించి విమర్శించారు. 2014 తరువాత నదులు అనుసంధానం చేసి నీరు ఇవ్వాలని చూశాను. పోలవరం 72 శాతం పూర్తి చేశాను. 64 వేల కోట్లు ఖర్చు పెట్టి 24 ప్రాజెక్టులు పూర్తి చేశాను. అమరావతి, పోలవరం, పరిశ్రమల ద్వారా ఎపిని 2029కి భారత దేశంలో నెంబర్ 1 రాష్ట్రం చేయాలని చేశాను అని చంద్రబాబు వెల్లడించారు. కానీ 2019 నుంచి రాష్ట్రానికి సైతాన్ పట్టింది. దీంతో రాష్ట్రం నాశనం అయ్యింది. జగన్ కు అధికారం పిచ్చోడి చేతిలో రాయిలా అయ్యింది అని దుయ్యబట్టారు. జగన్ ఒక పిచ్చోడిలా తయారు అయ్యాడు. మరో ఆరు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది. వైసీపీ పని అయ్యిపోయింది. మళ్లీ గెలిచే అవకాశం లేదు. జగన్ పిచ్చోడు కాకపోతే నాలుగేళ్లు మూడు ముక్కల ఆట ఆడి ఇప్పుడు విశాఖ వెళతాను అంటున్నాడు. మనకు రాజధాని లేకుండా చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అని విమర్శించారు. తెలంగాణ మంత్రి హరీష్ రావు తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్ కు భూమికి ఆకాశానికి ఉన్నంత తేడా ఉంది అన్నాడు. మనం అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా ఇలా అన్నారా అని అడుగుతున్న. ఎపిని ఇప్పుడు తెలంగాణ నేతలు ఎగతాళి చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఒక తిక్క శంకరయ్య. సెప్టెంబర్ లో జగన్ విశాఖ వెళతాడట. జగన్ వెళ్లాల్సింది విశాఖ కాదు. ఇడుపుల పాయకు వెళ్లాలన్నారు. 4 ఏళ్లు కాలక్షేపం చేసిన జగన్, అన్ని ప్రాజెక్టులు నిలిపివేసి ఇప్పుడు మళ్లీ శంకుస్థాపన చేస్తున్నాడు.. 5 ఏళ్ల క్రితం నేను ఫౌండేషన్ వేస్తే, ఈ తిక్క శంకరయ్య మళ్లీ ఫౌండేషన్ వేస్తాడంట.

ఈ తిక్క శంకరయ్య కడప స్టీల్ ప్లాంట్ కు రెండు సార్లు ఫౌండేషన్ వేశాడు. ఏమనాలి ఈ సైకోను. బందరు పోర్టు పనులు మనం ప్రారంభిస్తే జగన్ ఇప్పుడు మళ్లీ శంకుస్థాపన చేస్తాడట అని ఎద్దేవా చేశారు.


### వివేకా హత్య కేసులో డ్రామాలాడుతున్నారు

సొంత బాబాయిని చంపేసి జగన్ డ్రామాలు అడుతున్నాడు. వివేకా కూతురు తండ్రి హత్యపై తిరుగులేని పోరాటం చేస్తోంది. నా తండ్రిని ఎవరు చంపారో తేలాలి అని వివేకా కూతురు సునీతా రెడ్డి ఫైట్ చేస్తోంది. వివేకా కేసులో దేశంలో ఉన్న అడ్వకేట్లను అందరినీ పెట్టి నిందితులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారుఅని చంద్రబాబు ఆరోపించారు. వివేకా హత్య కేసుల పోలీసులకు, న్యాయవాదులకు కేస్ స్టడీ వంటిదన్నారు. జగన్ నాడు మద్యపాన నిషేదం అంటే ఆడబిడ్డలు నిజమే అని నమ్మారు. నమ్మి ఓట్లు వేశారు. ఇప్పుడు జగన్ సొంత బ్రాండ్లు పెట్టాడు. వాటితో ప్రజల ఆరోగ్యంపోతుంది. జగన్ డబ్బులకు కక్కుర్తి పడి పేదల ఆరోగ్యంతో ఆడుకుంటున్నాడు. మద్యం షాపుల్లో ఎందుకు ఆన్లైన్ విధానం అమలు చేయుడం లేదు. జగన్ రెండు లక్షల కోట్లు ఇవ్వడం కాదు. జగన్ దోచుకుంది రెండు లక్షల కోట్లు. జగన్ ఆశకు మితం అనేది లేదు.జగన్ కు దురుశ. అ దురాశే దుఖా:నికి చేటు. రాష్ట్రంలో నాడు ఇసుక ఉచితంగా ఇచ్చాం. ఇప్పుడు ఇసుక ఎందుకు దొరకడం లేదు? అని ప్రశ్నించారు. శివుడు భస్మాసురుడికి వరం ఇచ్చినట్లు. ప్రజలు ఓట్లు వేసి జగన్ కు అధికారం ఇచ్చారు. పోలీసులపై ఒత్తిడి తెచ్చి టీడీపీ వారిపై కేసులు పెట్టిస్తున్నారు. పోలీసుల సమస్యలపైనా నేనే పోరాడాలి. మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలి అన్నా నావల్లనే అవుతుంది. పోలీసులు కూడా తప్పు చేయవద్దు అని కోరుతున్నానన్నారు. యువత ఉద్యోగాలు అడుగుతుంటే, జగన్ గంజాయి ఇస్తున్నాడు. ప్రతి ఊర్లో ఇప్పుడు గంజాయి వచ్చింది. సిగ్గు లేని సైకో సిఎం ఒక్క రోజు సమీక్ష చేశాడా? గంజాయి సేవించన వాళ్లు మన కంట్రోల్ లో ఉండదు. గంజాయి కల్చర్ చాలా ప్రమాదకరం. రాష్ట్రంలో గంజాయి, గన్ కల్చర్ వచ్చింది. జగన్ మీ బిడ్డ కాదు రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని విమర్శించారు. మన ఇళ్ల మీద జగన్ స్టిక్కర్లు ఏంటి. జగన్ మన నమ్మకం కాదు. మన రాష్ట్రానికి పట్టిన దరిద్రం. జగన్ ఒక్క సారి అయితే రాష్ట్రంలో కోసం డిల్లీ వెళ్లాడా? హెూదా కోసం అడిగాడా? పోలవరం కోసం వెళ్లాడా? జిల్లాలకు నిదుల కోసం వెళ్లాడా? కాదు, సొంత కేసుల కోసమే జగన్ డిల్లీ వెళుతున్నాడు. తమ్ముడు కేసుల కోసం డిల్లీ వెళుతున్నాడు అని ఆరోపించారు. కేంద్రం మెడలు వంచుతాను అని చెప్పిన జగన్ 22 ఎంపిలు వచ్చిన తరువాత కూడా మెడలు దించాడా లేదా? జగన్ మూడు ఎంపిలను పైరవీల కోసం అమ్ముకున్నాడు. కేసుల్లో పైరవీల కోసం ఎంపి సీట్లు అమ్ముకున్న సిఎం జగన్ రెడ్డి అని విమర్శించారు.

### మార్కాపురం జిల్లా చేస్తాం

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత నేను తీసుకుంటాను. మార్కాపురం కేంద్రంగా జిల్లా అనేది ఇక్కడి ప్రజల డిమాండ్. దాన్ని నెరవేరుస్తా, అధికారంలోకి రాగానే మార్కాపురం కేంద్రంగా జిల్లా చేస్తాం అని చంద్రబాబు ప్రకటించారు. మొన్న మార్కాపురం వచ్చిన సిఎం పరదాలు కట్టుకుని పర్యటన చేశాడు.

నాపుట్టిన రోజు ప్రకటిస్తున్నా, మార్కాపురం కేంద్రంగా జిల్లా ఇస్తానని చెప్పారు. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా. వెలిగొండ ప్రాజెక్టు నీరు పొదిలికి వచ్చేలా చేస్తాం. మార్కాపురంలో నాడు 4620 టిడ్కో ఇళ్లు, ఎన్టీఆర్ హౌసింగ్ 3 వేల ఇళ్లు కట్టించాను. వాటిని లబ్దిదారులకు ఇవ్వలేదన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే తమ్ముడు ఉన్నాడు. అతను చోటా నయీం ఇక్కడి వారు అంటారు. దేవాలయ భూములు కూడా ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేస్తున్నాడు.. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నాడు అని ఆరోపించారు. జగన్ రెడ్డి సామాజికవర్గానికి ఏం చేశాడు. వాళ్లను కూడా మోసం చేశాడు. ఆ వర్గం కూడా జగన్ పాలన వల్ల నష్టపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. నా పుట్టిన రోజు మార్కాపురంలో చేసుకోవడం చాలా సంతోషకరమని చంద్రబాబు పేర్కొన్నారు.



చైతన్యరథం

# టిడిపి ఆఫీస్‌లో ఘనంగా పార్టీ అధినేత జన్మదిన వేడుకలు







తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు ఆధ్వర్యంలో భారీ ఎత్తున జన్మదిన వేడుకలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు సంవత్సరాలు సందర్భంగా 73 కేజీల కేకును, మహిళలకు చీరలు, స్వీట్స్ రాష్ట్ర బీసీ సెల్ ఆధ్వర్యంలో ఇవ్వటం జరిగింది. తెలుగు యువత, తెలుగు విద్యార్థి ఆధ్వర్యంలో 73 కేజీల కేకును కట్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో వర్ల రామయ్య, టి డి జనార్ధన్, పీతల సుజాత, పరుచూరి అశోక్ బాబు, ఏఎస్ రామకృష్ణ, జలీల్ ఖాన్, కొమ్మారెడ్డి పట్టాభిరాము, వీరంకి గురుమూర్తి, టిఎన్టియుసి రఘురామరాజు, కూచిపూడి విజయ, మనవ మోహన్ కృష్ణ, డేగల ప్రభాకర్, పిల్లి మాణిక్యరావు, పాతర్ల రమేష్ ,సయ్యద్ రఫీ, దేవతోటి నాగరాజు, కిలారి శ్రావణ్, బుచ్చి రాంప్రసాద్, చప్పిడి రాజశేఖర్, ములక సత్యవాణి, సంధిరెడ్డి గాయత్రి , కనకచారి, పరుచూరి ప్రసాద్, రవిపాటి సాయికృష్ణ, బండారు వంశి, ఎస్సీ సాహెబ్, టీ డి ఎల్ పి సురేష్, బొద్దులూరి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అఖిల్, కిరణ్ వల్లూరిచిన్ని, విజయ్ బాబు, కొమ్మినేని సాంబశివరావు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు













# ఎన్నికలు ఎప్పుడొచ్చిన టిడిపి గెలుపు ఖాయం: అచ్చెన్నా

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదినం వేడుకలను తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా చంద్రబాబు సీఎం అవ్వటం ఖాయమన్నారు. 1982 మార్చి 29న తెలుగు వాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా స్వర్గీయ నందమూరి తారక రామారావుతెలుగుదేశం పార్టీని స్థాపించారు. 1995లో చంద్రబాబు నాయుడు మొట్ట మొదటి సారిగా ముఖ్యమంత్రి అయినప్పుడు నేను మొదటి సారి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాను. ఆయన ఆచరణ అనుసరించి ఈ స్థాయికి ఎదగగలిగాను. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడు రాష్ట్రం దయనీయమైన పరిస్థితిలో ఉంది. దేశంలోనే ఆర్థిక సంస్కరణలు తెచ్చిన వ్యక్తులు పీఎం నర్సింహరావు అయితే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు. ప్రపంచం టెక్నాలజీలో ముందుకు వెళుతున్న తరుణంలో చంద్రబాబు తన విజన్‌తో సాంకేతికతకు పెద్ద పీట వేశారు. నాడు 2020 విజన్ అని పిలుపునిస్తే ప్రతి ఒక్క వ్యంగ్యంగా మాట్లాడారు. కాని నేడు హైదరాబాద్ ఇలా వెలిగిపోవడానికి కారణం చంద్రబాబు నాడు వేసిన అడుగులే కారణం. విభజన తరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాన్ని ఆదుకుంటారని గుర్తించిన ప్రజలు ఆయనను నవ్యాంధ్రకు ముఖ్యమంత్రిగా పీఠమెక్కించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కాలికి బలపం కట్టుకొని తిరిగి అన్నింటిలో ముందుంచారు. కాని నేడు రాష్ట్రం ఒక దుర్మార్గుడి చేతిలో పడింది. మోసకారి సంక్షేమంతో ప్రజలను మోసం చేస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్రాభివృద్ధి చూసి పక్క రాష్ట్రం వాళ్లు కుళ్లుకునే పరిస్థితి ఉంటే నేడు జగన్ రెడ్డి పాలనలో నవ్వుకునే పరిస్థితికి తెచ్చారు. రాష్ట్రానికి పూర్వవైభవంలా రావాలంటే తిరిగి బాబు ముఖ్యమంత్రి కావాలని ప్రతి ఒక్కరు భావిస్తున్నారు.

చైతన్యరథం

# దేశం గర్వించదగ్గ ఉత్తమ నేత చంద్రబాబు



చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను టిడిపి సెంట్రల్ ఆఫీసులో ఎన్ఆర్ఐ టిడిపి సెల్ ఎంపవర్మెంట్ సెంటర్ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. దేశం గర్వించదగ్గ ఉత్తమ నాయకత్వం, యువతరాలకు అధినేత, మంచికి మారుపేరు, అన్ని తరాలకు ఆశాజ్యోతి, రాజకీయ దిగ్గజం , పాలనలో సమకాలీన దేశ నాయకులందరికీ ఆదర్శం, క్రమశిక్షణ, కఠోరశ్రమ, ముందుచూపు, మార్గనిర్దేశం కలిగిన నాయకుడు, ప్రపంచంలో ఎక్కడో మూలన ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచం మొత్తం చూసే విధంగా తయారు చేసిన మన ప్రియతమ నాయకుడు, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 73వ జన్మదిన వేడుకలు ఎన్ఆర్ఐ టిడిపి తెలుగుదేశం కేంద్ర కార్యాలయం నందు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ చప్పిడి రాజ శేఖర్, ఎంపవర్‌మెంట్ ఫ్యాకల్టీస్ యామిని, భాను, భవాని, హిమబిందు, ఉమ, అధికారి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న తెలుగుదేశం జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు గారి ఆలోచన విధానంతో డాక్టర్ వేమూరి రవి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ టిడిపి సెల్ ఎంపవర్‌మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగులకు అనేక రకాల కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తూ ఉద్యోగాలు కల్పిస్తున్న విషయం అందరికీ విదితమే.

**వీరు కల్పిస్తున్న శిక్షణ వివరాలు:**

ఐటిఐ చేసిన వారికి గల్ఫ్ దేశాల్లో ఉద్యోగం వేయడానికి వీలుగా శిక్షణ ఇస్తున్నారు. బిటెక్ పూర్తిచేసిన వాలకి జావా, పైథాన్, డేటా ఎనాలటిక్స్ వంటి సాఫ్ట్‌వేర్ కోర్సులు నేర్పి మంగళగిరిలో ఉన్న యూఎస్ఎ అనుబంధ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నారు. డిగ్రీ పూర్తిచేసిన వారికి డిజిటల్ మార్కెటింగ్, ట్యాలీ, హెచ్ఆర్ రిక్రూట్‌మెంట్ కోర్సులు నేర్పించి వివిధ రకాలైన కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. బి ఇడి చేసిన వారికి, హెూటల్ మేనేజ్మెంట్ చేసిన వారికి అమెరికాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ప్రస్తుతం వీరి యొక్క ఇంటర్వ్యూ ప్రక్రియ వివిధ దశల్లో ఉన్నాయి. ఈ కోర్సులతో పాటుగా ప్రతి ఒక్కరికి కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, అవసరమైన వారికి ఇంగ్లీష్, హిందీ, అరబిక్ భాషలు కూడా నేర్పిస్తున్నారు. వీటితోపాటు విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేవారికి సరైన గైడెన్స్ తో పాటు అక్కడకు వెళ్ళిన తర్వాత వారికి పార్ట్ టైం ఉద్యోగాలు లేదా ఆకమిడేషన్ మరియు విద్యార్థి విశాలలో గైడెన్స్/సహాయం అందించబడుతుంది.

ఉన్నత విద్య కొరకు విదేశాలకు వెళ్ళే స్టూడెంట్స్ లేదా పైన తెలిపిన కోర్స్ లలో ఎవరైనా భాగస్వామ్యం కావాలి అనుకుంటున్న వారు www.nritdp.comలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కానీ లేదా నేరుగా టీడీపీ సెంట్రల్ పార్టీ ఆఫీస్ నందు సంప్రదించవచ్చు. మంచి పని చేయడానికి అధికారం అవసరం లేదు అని నిరూపిస్తున్న మన ప్రియతమ చంద్రబాబు నాయుడు గార్కి మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

## గుమ్మనూరు జయరామ్ మతిలేని మాటలు : కోట్ల సుజాతమ్మ



ప్రభుత్వ భూములు కొట్టేసిన బాగోతంపై లోకేశ్ విసిరిన సవాల్‌కు మంత్రి జయరామ్ స్పందించాలి. మంజునాథ్ ను అడ్డంపెట్టుకొని మంత్రే భూములు కాజేశాడు. : కోట్ల సుజాతమ్మ ఆదోనిలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆరోపించారు. "మంత్రి గుమ్మనూరు జయరామ్ మతిలేకుండా మాట్లాడుతున్నాడు. జయరామ్ కళ్లుమూ సుకొని పాలు తాగుతున్న పిల్లి చందంగా వ్యవహరిస్తున్నాడు. జయరామ్‌కు దమ్ము, ధైర్య ముంటే లోకేశ్ విసిరిన సవాల్ పై స్పందించాలి. ప్రభుత్వభూముల్ని మార్కెట్ ధరకే తిరిగి తీసుకొని ప్రజలకు అప్పగిస్తామన్న లోకేశ్ సవాల్ కు జయరామ్ ఏం సమాధానంచెబుతాడు ? జయరామ్ గతంలో తెలుగుదేశంపార్టీలో ఎంపీటీసీగా పోటీచేసి ఓడిపోయినకూడా, పార్టీ ఆయనకు జడ్పీటీసీ టిక్కెట్ ఇచ్చింది. తనకు రాజకీయజీవితం ఇచ్చిన టీడీపీనికాదని జయరామ్ ప్రజారాజ్యంలోకి వెళ్లాడు. ఇప్పుడు వైసీపీలో ఉన్నాడు. ప్రజాధనాన్ని దోచుకోవ డానికే జయరామ్ పార్టీలు మారాడు. తాగటానికి నీళ్లు లేవని ప్రజలు లోకేశ్‌తో మొరపెట్టు కుంటే, దానికి కూడా వక్రభాష్యాలు చెబుతున్నారు. మంజునాథ్ అనే వ్యక్తి నుంచి కొన్నభూములు ఎలాంటివో జయరామ్ కు తెలియదా? మంజునాథ్ ను అడ్డంపెట్టుకొని ప్రభుత్వ భూములుకాజేసింది జయరామే. భూముల వ్యవహారం కోర్టులో ఉంటే, జయరామ్ ఏధైర్యంతో వాటిని కాజేశాడు? అసభ్యకరంగా మాట్లాడితే తానేదో పెద్దనాయకుడు అవుతా నని జయరామ్ అనుకుంటున్నాడు. మాకు తిట్టడంరాదా..తిట్టలేమా? సంస్కారం ఉంది కాబట్టే ప్రజల పక్షాన మాట్లాడుతున్నాం. ప్రభుత్వ భూములు ఏ పెత్తందారులచేతుల్లో ఉన్నాయో జయరామ్ చెప్పాలి. ఇసుక అమ్మకాలు, మైనింగ్, జియ్యం మాఫియా, ల్యాండ్ కబ్జాలుతప్ప జయరామ్ కు ప్రజల సమస్యలు పట్టడంలేదు.

వాణిజ్య భూమిని వ్యవసాయ భూమిగా రికార్డులు మార్చి, దాన్ని ఎకరం రూ.లక్షా10వేలకు కొన్నట్లు మంత్రి జయరామ్ చెప్పాడు. అంతా సక్రమంగా ఉంటే జయరామ్ కు ఐటీ నోటీసు లు ఎందుకు వచ్చాయి. ఇసుక, మైనింగ్, ల్యాండ్ కబ్జాలు తప్ప జయరామ్ కు కనీసం ప్రజ లకు తాగునీరు ఇవ్వాలనే ఆలోచన కూడాలేదు. విలేకరి తనగురించి రాశాడని అతనిపై కక్ష కట్టిన వ్యక్తి జయరామ్. జయరామ్ పుట్టింది ఎక్కడ..ఎక్కడికి వచ్చి మంత్రి అయ్యాడు. పల్లె టూళ్లలో ఇళ్లముందు బైక్ లు పెడితే, దానికికూడా జయరామ్ పోలీసులతో జరిమానాలు వే యించి, ఆ డబ్బంతా తానే కొట్టేస్తున్నాడు. మంచిపనులు చేసేవాళ్లను ఆశీర్వదించి, జయరా మ్ వంటి వారిని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిస్తున్నాను. భూములు ఏ పెత్తందారుల చేతుల్లో ఉన్నాయో జయరామ్ చెప్పాలి. ప్రభుత్వంలో ఉన్నవ్యక్తి ప్రభుత్వభూ ములు కాపాడలేడా? కర్నూలు జిల్లాలో ఈ ప్రభుత్వం ఒక్కరోడ్డు కూడా వేయలేదు. గత ప్రభుత్వం వేసిన రోడ్లపై తిరుగుతూ, సిగ్గులేకుండా అంతా తామేచేశామని చెప్పుకుంటున్నా రు. ఆదోనిలో ఒకచిన్నరోడ్డు వేస్తే సమస్యలు తీరినట్టేనా? గ్రామాల్లోని వీధుల్లో తిరగలేక ప్రజ లు పడుతున్న అవస్థలు జయరామ్ కు కనిపించడంలేదా? ప్రభుత్వం నుంచి మా కుటుం బానికి ఒక్కరూపాయి వచ్చినట్టు జయరామ్ నిరూపించగలడా అని ప్రశ్నించారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## చంద్రబాబు జన్మదిన సందర్భంగా

### తిరుమలలో 73 టెంకాయలు కొట్టిన వై.వి.బి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట ఉన్న "అఖిలాండ జ్యోతి" వద్ద 73 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వై.వి.బి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... ఆ ఏడుకొండల వెంకన్నస్వామి ఆశీస్సులతో అధినేత చంద్రబాబునాయుడు నిండు నూరేళ్లు వర్థిల్లాలని... 2024లో టీడీపీ అధికారంలోకి రావాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం తిరుపతి పట్టణానికి చేరుకున్న ఆయన... తిరుపతి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ సుగుణమ్మ నాయకత్వంలో నిర్వహించిన చంద్రన్న జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సుగుణమ్మతో కలిసి వై.వి.బి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని నరసింహ యాదవ్‌తో కలిపి కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్ మరియు తిరుపతి పట్టణ, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదినాన్ని పురస్కరించుకొని టిడిపి నాయకుడు భాష్యం ప్రవీణ్ పార్టీకి విరాళంగా రూ. 73 లక్షల రూపాయల డిడి అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌ను చంద్రబాబు అభినందించారు. ఆ మొత్తాన్ని టిడిపి కార్యకర్తల సంక్షేమానికి వినియోగించనున్నట్టు చంద్రబాబు ప్రకటించారు.

## పోలీసులు బాధ్యతారాహిత్యం: భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



చంద్రబాబు నాయుడి కడప జిల్లా పర్యటనలో పోలీసులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. జెడ్ ప్లస్ క్యాటగిరి ఉన్న వ్యక్తి పర్యటనలో సంఘ విద్రోహ శక్తులు వీరంగం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని టిడిపి ఎమ్మెల్సీ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలు నిరసనలకు పిలుపునిస్తే అర్ధరాత్రి హౌస్ అరెస్టులు చేసే పోలీసులు వైసీపీ అల్లరి మూకల్ని ఎందుకు అడ్డుకోలేదు? చంద్రబాబు నాయుడి పర్యటనలో వైసీపీ కార్యకర్తలు నల్ల బెలూన్లు ఎగురవేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? కడప జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు తమ తీరు మార్చుకోవాలి. చంద్రబాబు పర్యటనలో జరిగిన ఘటనపై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేస్తాం.



పార్లమెంట్ భవన్‌లో రాజ్యసభ సభ్యులు కనక మేడల రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు జన్మోత్సవ వేడుకలు

# మార్గదర్శి అంటే తెలుగువారి నమ్మకం: సయ్యద్ రఫీ

దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో శాఖోప శాఖలుగా విస్తరించి 70సంవత్సరాల నుండి కోట్లాది మంది ఆదరణ చూరగోని ఎటువంటి ఆరోపణ లేని సంస్థ మార్గదర్శి. చిట్ ఫండ్ రంగంలోనే నెంబర్ 1 సంస్థ గా ప్రజల మన్ననలు పొందిన సంస్థ మార్గదర్శి. ప్రజలు తామ సొమ్మును దాచుకొని తమ అవసరాలకు వాడుకునే వీలు ఉన్న సంస్థ మార్గదర్శి. మార్గదర్శి అంటే తెలుగునాట ఒక నమ్మకం ఒక విశ్వాసం. ఆ సంస్థ పుట్టినప్పటి నుండి ఇప్పటి వరకు ఏ ఒక్కరూ ఎటువంటి పిర్యాదు చేయలేదు. ఎటువంటి పిర్యాదు ఎదుర్కొలేదని టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ పేర్కొన్నారు. నాడు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నేడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ల అవినీతి పాలన పై ఈనాడు ప్రశ్నిస్తూన్నందునే మార్గదర్శి పై కక్ష కట్టి తండ్రి కొడుకులు దాడులు చేయిస్తున్నారు. ఈనాడు ను ఏమి చేయులేక మార్గదర్శి యాజమాన్యాన్ని, సిబ్బంది ని వేధిస్తున్నారు. అధికారం తమ చేతిలో ఉంది కదా అని విపరీతమైన పోకడలకు పోతున్నారు.



అనేక చిట్ఫండ్ కంపెనీలు ప్రజలు దాచుకున్న కోట్లాది రూపాయల సొమ్ము ను క్రైకర్యం చేసి బోర్డులు తిప్పి ప్రజల్ని మోసం చేసిన కంపెనీ ల పై ఎటువంటి చర్యలు చెప్పట్టని జగన్ సర్కారు మార్గదర్శి పై అనవసర దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్ లో ఎవరైనా ఫిర్యాదు చేస్తారేమో అని తాము ముందే మార్గదర్శి పై దర్యాప్తు చేస్తున్నామని సిఐసిఐడి అధికారి ఒకరు ఢిల్లీ లో పత్రికలకు చెప్పటం వారి కక్ష సాధింపుకు తార్కాణం. ఇలా వేదిస్తే ఈనాడు తమ అవినీతి, అసమర్ధత పై ప్రశ్నించడం మానేస్తుం దని జగన్మోహన్ రెడ్డి భావించటం అవివేకం. అలాగే మార్గదర్శి వినియో గదారుల ను కూడా భయబ్రాంతులు చేసి ఆ సంస్థ నుండి దూరం చేయాలనే ప్రయత్నలు వృధా ప్రయాస అవుతుంది. ఈనాడు, మార్గదర్శి రెండు తెలుగు ప్రజల హృదయాలను గెలుచుకున్న తిరుగు లేని సంస్థలు. ఆ సంస్థ ల చైర్మన్ శ్రీ రామోజీరావ్ అంటే ఒక వ్యక్తి కాదు ఒక శక్తి. కోట్లాది మంది ప్రజల ఆధారాభిమానాలు పొందిన తిరుగు లేని తెలుగు జాతి ముద్దు బిడ్డ. లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి కల్పించిన మహా మనిషి. కోట్లాది మంది తెలుగు ప్రజలకు చైతన్యం నింపిన మహానిషి.ఎనిమిది పదులు వయసు నిండిన ఆ మహనీయుడిని వేదించటా నికి జగన్ మోహన్ రెడ్డికి ఆలోచన ఎలా వచ్చింది. ఎన్ని కుయుక్తులు పన్నినా?. ఎన్ని వేదింపు లు చేసినా? ఈనాడు, మార్గదర్శి సంస్థలను జగన్ మోహన్ రెడ్డి ఏమి చేయలేరు. ప్రజల ఆధారాభిమానా లు ఉన్నంత వరకు ఆ సంస్థలకు తిరుగు ఉండద నే విషయాన్నీ జగన్ మోహన్ రెడ్డి గుర్తిస్తే మంచిది. ఇక నైనా జగన్ రెడ్డి ప్రజలు తనకు ఇచ్చిన అధికారాన్ని కక్ష సాధింపులకు దుర్వినియోగం చేయకుండా ప్రజాప్రయోజనాలకు ఉపయోగిస్తే మంచిది.

# ఎంపీ కేశినేని నాని సహకారంతో గన్నవరం ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి సలహా కమిటీలో సభ్యులుగా ముగ్గురికి చోటు

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధి సలహా కమిటీ సభ్యులుగా జనాబ్ షేక్ మొహియుద్దీన్, పుట్టగుంట సతీష్, వల్లూరుపల్లి జోగులాంబ నియమితులయ్యారు. భారత పౌర విమానయాన శాఖ ఉత్తర్వుల మేరకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నియామక పత్రాలు జారీచేసింది.







# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు: ప్రత్తిపాటి





మాజీ మంత్రి, ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ కమిటీ సారధ్యంలో నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు, స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందులో సుమారు 20.000 మందికి భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు నక్కా ఆనంద్ బాబు, పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవి ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చందలవాడ అరవింద్ బాబు, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి నజీర్ అహ్మద్, రాష్ట్ర నాయకులు చిట్టాబత్తిన చిట్టిబాబు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ప్రత్తిపాటి తెలిపారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షను విడిపించారు. ఈ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 21వ తేదీన యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లపై సమీక్ష జరుపుతున్న పార్టీ రాష్ట్ర పరిశీలకురాలు భీమనేని వందనాదేవి

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత దేశ ప్రజల దృష్టి మొత్తం ఆంధ్రప్రదేశ్ మీదే కేంద్రీకృతమైందన్నారు. టెలికాం రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం పెరిగి టెలికాం సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

- కిడారి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి

# ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ,మహిళలకు చీరల పంపిణీ





శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జి శ్రీమతి కోళ్ల లలిత కుమారి ఆదేశాలు మేరకు నవ్యాంధ్రా నాయకుడు, విజనరీ లీడర్, టీడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు సందర్భంగాసుమారు 500 మంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమమును రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ చేతుల మీదుగా పంచిపెట్టడం జరిగింది. వేపాడ మండలంలోని వేపాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, వేపాడ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి ఆధ్వర్యంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ స్థానిక కూడలి వద్ద అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం వేపాడ మండలంలోని వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు, కార్య కర్తలు, టీడీపీ అభిమానులు సమక్షం లో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి వేపాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, వేపాడ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, పార్టీ నాయకులకు తినిపించడం జరిగింది. టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచి, భారీగా బాణాసంచాలు కాలుస్తూ పండుగలా నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.

## చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం సందర్భంగా కురుపాము నియోజకవర్గం గరుగుబిల్లి మండలం తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీమతి టీ జగదీశ్వరి 101 కొబ్బరి కాయలు అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# రక్తదాన చేసి ప్రాణ దాతలుగా నిలిచిన తెలుగు తమ్ముళ్లు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి టిడిపి రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ పిలుపునిచ్చారు. రాజాం నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాజాం నటరాజ కళ్యాణ మంటపంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ ను కట్ చేశారు. అనంతరం రాజాం, రేగిడి, వంగర మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు 75 మంది రక్తదానం చేసారు.మరియు సంత కవిటి మండలంలో 26 మంది రక్తదానం చేసి తెలుగు తమ్ముళ్లు స్ఫూర్తిగా నిలిచారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ 2024లో విజయమే లక్ష్యంగా చంద్రబాబుకు పుట్టినరోజు కానుకగా అందిస్తామన్నారు. చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయాల్లో అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

సేకరించిన మొత్తం రక్తాన్ని రెడ్ క్రాస్‌కు అందజేశారు. రక్తాన్ని అందజేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు, అనంతరం మాజీ మంత్రి కోండ్రు రాబోయే రోజుల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను గెలిపించి కానుకగా ఇస్తామని ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే దేశ టెలికాం రంగంలో సంస్కరణలు చేయదలచిన తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఒక కమిటీ వేయబడి, విదేశాల్లో మాదిరిగా ప్రైవేటు కంపెనీలు సెల్‌ఫోన్లు ప్రవేశపెట్టేందుకు అనుమతించాలని ప్రధాని వాజపేయికి చంద్రబాబు సూచించారని కోండ్రు గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ స్వర్ణయుగం రావాలంటే రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నారా చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర ప్రజలను కోండ్రు కోరారు.

## చంద్రబాబును 2024లో సీఎంగా గెలిపించడమే లక్ష్యం



తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడును 2024లో ముఖ్యమంత్రిగా గెలిపించడమే లక్ష్యంగా తెలుగుదేశం శ్రేణులు శక్తివంచన లేకుండా కృషిచేయాలని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గ పరిధిలోని కే.కోటపాడు మండలం ఎ.కోడూరులో చంద్రబాబు జన్మదిన వేడుకలను మండల టిడిపి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గ నేత పైలా ప్రసాదరావు ఆర్థిక సహకారంతో సుమారు మూడు వేల మంది మహిళలకు చీరలను పంపిణీ చేసి అన్న సమారాధన కార్యక్ర మం నిర్వహించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తెలుగు యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసారు.

## ఉదారతను చాటుకున్న పల్లా శ్రీనివాసరావు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదినం సందర్భంగా 6 గురు నిరుపేద పిల్లలను విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దత్తత తీసుకొని తన ఉదార మనసు చాటుకున్నారు.

## పాడేరులో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



పాడేరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరేసి బాబుకు కానుకగా ఇస్తాం అని ఈ రాష్ట్ర అభివృద్ధి బాబుతోనే సాధ్యమని పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. పాడేరు జిల్లా ఆసుపత్రిలో 125 మంది రోగులకు పాలు బ్రెడ్ పళ్ళు పంపిణీ చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

> అంధకారమయంగా మారిన ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ కోసం ఏడు పదుల వయసులో చంద్రబాబునాయుడు చేస్తున్న పోరాటం కొనియాడదగినది. ఒక్క ఛాన్స్ యిచ్చిన పాపానికి రాష్ట్రాన్ని రావణకాష్టంలా జగన్ మార్చాడు.
>
> – గొల్లపల్లి సూర్యారావు, మాజీమంత్రి



# అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన జగన్

## బడేటి చంటి టిడిపి ఇంచార్జి



టిడిపి హయాంలో కట్టిన టిడ్కో గృహాలను తన ఖాతాలో వేసుకుని లబ్ధిదారులకు కేటాయించకుండా కల్లబొల్లి కబుర్లు చెబుతోందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏలూరులోని జిల్లా టిడిపి కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారీగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బడేటి చంటి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో చివరి దశకు చేరుకున్న టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు.

## కైకలూరులో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు, పేదలకు అన్నదానం



టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం కైకలూరు నియోజకవర్గంలో 4 మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు నడిపే ఏకైక మార్గదర్శకుడు చంద్రబాబు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ కొడాలి వినోద్ సహకారంతో నాలుగు మండలాల్లో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న రాష్ట్ర, పార్లమెంట్, మండలం, గ్రామ నాయకులు అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబును సీఎం అయ్యేలా ప్రతికార్యకర్త కృషి చేయాలి : సత్తిబాబు



వైసీపీ రాక్షస పాలనలో ముఖ్యమంత్రిగా అయ్యాకనే అసెంబ్లీకు వస్తానని చంద్రబాబు నాయుడు శపథం చేశారని, ఆయన ఆయురారోగ్యాలతో మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా ప్రతీ కార్యకర్త, నాయకులు కృషిచేయాలని అల్లవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు అల్లవరం మండలం టీడీపీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.

# చంద్రబాబు నాయకత్వమే ఈ రాష్ట్రానికి శరణ్యం



అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడపాలంటే చంద్రబాబు నాయకత్వమే శరణ్యమని గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా జి.కె.స్పందన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోరంపూడి సెంటర్‌లోని గన్నీస్ వారి శుభమస్తు ఫంక్షన్ హాలు వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్, రూరల్ నాయకులు మార్ని వాసు ప్రారంభించారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నరసాపురం నియోజవర్గ కార్యాలయం నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు,టిడిపి సీనియర్ నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది.



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా తుని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం తుని పట్టణ శివారు సాయి అన్నపూర్ణ సేవ సంస్థ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు భోజనాలు పంపిణీ చేశారు.



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం పురస్కరించుకొని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి తోట సీతారామలక్ష్మిఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.




నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని తణుకులో మొబైల్ అన్న కాంటీన్ని ప్రారంభించడం జరిగింది.



మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు తణుకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగింది.

## సామాజిక చైతన్యయాత్రలో నిమ్మల రామానాయుడు



సామాజిక చైతన్య యాత్రలో భాగంగా పాలకొల్లు నుండి నరసాపురం సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర చేస్తున్న పాలకొల్లు శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు పాదయాత్రలో నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో భాగంగా ప్రభుత్వం వల్ల నష్టపోయిన బీసీలు ఎస్సీలు మైనార్టీలకు న్యాయం చేయాలని కోరుతూ సబ్ కలెక్టర్ సూర్య తేజకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నరసాపురం టిడిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం యందు ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కృషి ఫలితమే నేటికీ తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉందని , మూడుసార్లు ముఖ్యమంత్రిగా రెండుసార్లు ప్రతిపక్ష నేతగా ఎన్నో ఒడి దుడుకులు, ఆటుపోట్లను ఎదుర్కొంటూ ఉన్నత శిఖరాలకు అధిరోహించి ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న ఏకైక వ్యక్తి మన చంద్రబాబునాయుడు ఆయన అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



చంద్రబాబునాయుడు దార్శినికత, పరిపాలనా దక్షత వల్ల రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందింది. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం. - నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్యే



చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మైలవరం, కొండపల్లి మున్సిపాలిటీలలో పేదలకు తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నా క్యాంటీన్ల వద్ద చిన్నారులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



తాడిగడప మునిసిపాలిటీ, యనమలకుదురు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు మొక్కపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్‌తోఫా పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జ్ బోడే ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పమిడిముక్కల మండలం వీరంకిలాకు గ్రామంలో వేడుకగా నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గం ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా, వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



తిరువూరులో నవ్యాంధ్ర ప్రదేశ్ సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదినం సందర్భంగా తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి శావల దేవదత్, ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నల్లగట్ల సుధారాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని కేక్ కట్ చేశారు.

## కేశినేని భవన్‌లో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్‌లో ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని), పార్టీ నాయకులతో కలిసి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నిరంతరం ప్రజల్లో ఉన్న ఏకైక నాయకుడు, గొప్ప విజన్ ఉన్న నాయకుడు, రాష్ట్రాన్ని ముందుకు నడపగలిగే వ్యక్తి మన చంద్రబాబునాయుడు అని వివర్శించారు. గత ఐదేళ్ల అనేక కేంద్ర సంస్థలు, ప్రాజెక్టులు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్(అన్న), ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, కోగంటి రామారావు,కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, మైనార్టీ నాయకులు ఎంఎస్. బేగ్,మొహిద్దిన్, అమానుల్లా, హబీబ్ , జాస్తి సాంబశివరావు, పునుగుపాటి చిన్న సుబ్బయ్యగండూరి మహేష్, కోనేరు రాజేష్, ఎన్టీఆర్ జిల్లా బీసీ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు విశ్రం డానియల్, తెలుగు యువత అధ్యక్షుడు నాగూర్,రాష్ట్ర ఎస్సీ సెల్ , విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షుడు పున్నబోయిన నాగేశ్వరరావు, ఎసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరసపోగు రాజేష్, తూర్పు పశ్చిమ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు నాగమణి ,సరిత, యంద్రతి మాధవి,ఎస్సీ సెల్ తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి రాధాకృష్ణ, అధికార ప్రతినిధి బేవర సాయి సుధాకర్, పలు డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



మచిలీపట్నం స్థానిక కోనేరు సెంటర్లో మాజీ మంత్రి వర్యులు పొలిట్ బ్యూరో సభ్యులు, కొల్లు ఫౌండేషన్ అధినేత, కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా వేసవి దప్పిక తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, యశ్వంత్ వర్మ, కృష్ణాజిల్లా రైతు సంఘం అధ్యక్షులు గోపు సత్యనారాయణ, నగర అధ్యక్షులు ఇలియష్ పాష, కార్యదర్శి పిప్పళ్ళ వెంకన్న, రాళ్ల కొట్టు రాము, అబ్దుల్ అజీమ్, కారెడ్ల సుశీల, ఫిరోజ్, రాయన శివ తెలుగుదేశం పార్టీ నాయకులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినుకొండ టిడిపి కార్యాలయంలో వేడుకగా చంద్రబాబు జన్మదినం



వినుకొండ నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐదు మండలాలకు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు, పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా తను చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలను, ప్రజా రంజక పాలనను కొనియాడారు. మరోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అవుతారని వ్యక్తం చేశారు.

## జగ్గయ్యపేటలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ఘనంగా నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మొదటిగా శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసం నుండి భారీ ర్యాలీతో ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకొని అక్కడ తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి భారీ కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం 29వ వార్డ్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ కటింగ్, "విందును ప్రారంభించారు.

మార్కాపురంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ అరాచక పాలనతో సంక్షోభంలో చిక్కుకుపోయిన రాష్ట్రాన్ని కాపాడ కలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడే. మాకు అటువంటి నాయకుడు దొరకడం, అయన నేతృత్వంలో పనిచేస్తుండటం మాఅందరి అదృష్టం.
- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి

# ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు





చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను నెల్లూరులో ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఆయన పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరుగుతున్నాయని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రక్తదానం, అన్నదానం, చలివేంద్రాల ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు.టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా నెల్లూరులోని జిల్లా టిడిపి కార్యాలయంలో సంబరాలు అంబరాన్నంటాయి. అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో అధినాయకుడి పుట్టినరోజును నాయకులు, కార్యకర్తలు అభిమానులు పండగలా జరుపుకున్నారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మార్కాపురంలో పేదల మధ్య చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. చంద్రబాబు నాయుడు మొదటి నుంచి తన జీవితాన్ని పేదలకు, సమాజసేవకు అంకితం చేశారు. 8 ఏళ్లు ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రభుత్వంలో కీలకపాత్రలో, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్ర భవిష్యత్ కోసం తపించారు. ఇప్పుడు ప్రతిపక్ష నేతగా కూడా సంక్షోభంలో ఉన్న ఏపీతో పాటు బిడ్డల భవిష్యత్తును కాపాడటం కోసం శ్రమిస్తున్నా రన్నారు. దేశ రాజకీయ చరిత్రలో ఇంత కష్టపడి పనిచేసే నాయకుడు మరొకరు లేవే లేరన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపించగల సమర్ధ నాయకుడు, విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడని జిల్లా అధ్యక్షుడు, రూరల్ ఇంచార్జి అబ్దుల్ అజీజ్ అన్నారు. మళ్లీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలన రావాలని, ఆయనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పోలంరెడ్డి



కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం లో జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు కృషి చేస్తూ తెలుగుదేశం పార్టీని నిరంతరం ప్రజల్లో ఉంచుతూ ప్రజలకోసం పనిచేస్తున్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలి అంటే తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రి కావాలని అమరావతి రాజధాని నిర్మాణం జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళాఅభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబును మరోసారి సీఎంని చేసుకోవడానికి యువత నడుం బిగించాలి : కోటంరెడ్డి



చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి పరిశ్రమలు పరుగులు పెడితే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్క పరిశ్రమను పక్క రాష్ట్రాలకు పంపిస్తున్నాడని టిడిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా చంద్రబాబుసేన అధ్యక్షులు గుమ్మడిపూడికల్యాణ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సెంటర్లో జరిగిన సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. దివ్యాగులకు పండ్లు బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వయస్సులో చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా, మంత్రిగా, సీఎంగా పని చేశారని తెలిపారు. ఆయన ఆలోచనలను జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబు జన్మదిన వేడుకలు



బాలయపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృధి ప్రధాత మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వెంకటగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదేశాలు మేరకు ఆలయపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నిండు నూరేళ్ళు, అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని బాలయ్యపల్లి మండలంలో ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. తదుపరి మండల పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ వచ్చేవి పుట్టినరోజుకు బహుమతిగా మిమ్మల్ని అవమానపరిచిన సభలో మిమ్మల్ని రారాజుగా కూర్చోబెట్టడం కోసం మేమంతా కష్టపడి పని చేస్తామని బాలయపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శబదం చేశారు.

## వెంకటగిరి పట్టణంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు విజనరి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను వెంకటగిరి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి, మాజీ శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఘనంగా నిర్వహించారు. వెంకటగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ, రూరల్ మండల నాయకులు, వార్డ్, గ్రామాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మధ్య నియోజక వర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చేతులు మీద కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి, అనంతరం అన్నక్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా మన అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



గూడూరు నియోజకవర్గంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలతో కలసి మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఘనంగా నిర్వహించి, రక్తదాన శిబిరం నిర్వహించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/

"చంద్రబాబు నాయుడి కడపజిల్లా పర్యటనలో పోలీసులు బాధ్యతా రహితంగా వ్యవహరించారు. సంఘ విద్రోహ శక్తులు వీరంగం చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు.

- భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ



## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73 వ జన్మదిన పురస్కరించుకొని నారాయణవనం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ గిరిబాబు,తిరుపతి పార్లమెంట్ రైతు కార్యదర్శి కె ఎస్ రవి,పార్లమెంట్ రీటైల్ కమిటీ కార్యదర్శి బాబు,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు షణ్ముగం, సీనియర్ నాయకులు కందస్వామి,పొన్ను స్వామి,టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి కిలారి విజయ్,పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి వాసుదేవన్ పార్లమెంట్ కార్యదర్శి రైతు కృష్ణారెడ్డి, కందస్వామి నాయుడు, శరవణ కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ మహిళ కార్యదర్శి ఎకే లతా, మండల మహిళ నాయకురాలు లతా, యూనిట్ కమిటీ ఇంచార్జ్ ఎన్.కుమార్, బూత్ కమిటీ సభ్యులు రమేష్, మండల ఐటీడీపీ హెడ్ నెమలి ప్రేమ్ కుమార్, బాలచంద్ర నాయుడు, లక్ష్మణ్, 12వ వార్డు మెంబర్ లోకయ్య, ఆరుముగం, సొరకాయలు అలీ బాయ్, శ్రావణ్, నరేష్, సురేష్, కోనేటి సుబ్రమణ్యం, నటరాజన్, బాలయ్య ఫ్యాన్స్ మండల అధ్యక్షులు మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వరదయ్యపాలెంలో ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన దినోత్సవ వేడుకలు



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలను వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద ఈ సందర్భంగా కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం టీడీపీ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ పన్నెం నిర్మల్ పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో టిడిపి మాజీ అధ్యక్షులు చలపతినాయుడు, నాగరాజుయాదవ్, మరదవాడ సర్పంచ్ లైలమ్మ కుమార్ నాయుడు, మాజీ ఎంపీపీ భారతి ప్రధానకార్యదర్శి ఎం.దశరథన్,ఎస్సీ సెల్ కన్వీనర్ రమణ,మాజీ కోఆప్షన్ సభ్యులు అజీజ్ స్థానిక నాయకులు విష్ణు, శివయ్య, నవాబు, బాబురెడ్డి, మునిభూషణమ్మ, రంగయ్య, సుధాకర్, రమేష్ రెడ్డి, శ్రీపతి,రవిరెడ్డి, మోహన్ నాయుడు, భాస్కర్ నాయుడు, బాబు, మునిరాజ్, తెలుగుయువత నాయకులు లీలారాం హరిప్రసాద్ చౌదరి, మహేష్, మల్లినాయకుడు, నందకిషోర్ రెడ్డి, యశ్వంత్ (అభి)దీక్షిత్, అజయ్, ఎన్టీఆర్ వెంకయ్య, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా చంద్రబాబు జన్మదినోత్సవం



మైలవరం హెడ్ కోటర్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు సందర్భంగా సాయిబాబా గుడి, ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసి 500 మందికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి అనంతరం జెండా ఆవిష్కరణ చేసి మైలవరం, లచ్చంబాయ్ తాండలో కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, అన్నెబోయిన కొండయ్య, సూర్య పెద్దరాజు, దన్నాడ పాపిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాయల్ కిరణ్, మిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, గని చంద్రశేఖర్ రెడ్డి, రాజారెడ్డి, ఆదిరెడ్డి, తులసీశ్వర్, ఖాదర్, శివారెడ్డి, మధు, బెస్త శ్రీనివాసులు, అశోక్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిలాంధ్ర ఆరాధ్యుడు చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు



అలుపెరుగని అపర భగీరథుడు అమ్మణ్ణమ్మ తనయుడు రాజకీయ చాకుక్యులు, భారతావని ముద్దు బిడ్డ, అఖిలాంధ్ర ఆరాధ్యుడు, నవ్యాంధ్ర రూపశిల్పి స్నేహ,సహన శీలి, ప్రపంచ చరిత్రలో మకుటంలేని మహారాజు, కలియుగ కౌటిల్యుడు, స్వర్ణాంధ్ర సృష్టి కర్త బావి తరాల స్ఫూర్తి ప్రదాత, పెద్దలు పూజ్యులు నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రొల్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి శనిదేవునికి పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, కూడిన జీవితాన్ని అనుభవిస్తూ, ఆస్వాదిస్తూ, మళ్లీ 2024 లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా సింహాసనాన్ని అధిరోహించి నవ్యాంధ్ర రూపశిల్పి గా దేశ చరిత్రలో మకుటంలేని మహారాజు నిలవాలని, ముక్కోటి దేవతల ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ పెద్ద ఎత్తున రొళ్ళ మండల తెలుగుదేశం నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.



## ఆత్మకూరు మండలంలో ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

మన ప్రియతమ నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదినం సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రము నందు తెలుగుదేశం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు చేసి ఆయనకు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దయెత్తున ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా మోరగుడి గ్రామం మూడు రోడ్ల దగ్గర కేక్ కటింగ్ చేసి మోరగుడి తెలుగు దేశం యూత్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ ఇంఛార్జి చదిపిరాల్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి చలివేంద్రం ప్రారంభించారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదినాన్ని పురస్కరించుకొని ముదిగుబ్బ పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జన్మదిన కేక్ కట్ చేసిన అనంతరం ఏన్టీఆర్ కూడలిలో పండ్లు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా, మాజీ శాసనసభ్యులు, ఇన్చార్జ్ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాను సారం, సైదాపురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలకు మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్టా మోహన్ కృష్ణారెడ్డి పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్ ,బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, ఐటీడీపి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

తెలుగు ప్రజల జీవితాలను మార్చడానికి మీరు ఎంత మక్కువ చూపుతున్నారో నాకు తెలుసు. నీ కోరికలన్నీ తీరాలి నాన్న! పుట్టినరోజు శుభాకాంక్షలు!

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి










# భావితరాల భవిష్యత్తు చంద్రబాబే

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రిగా ఉమ్మడి, ప్రత్యేక ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలు టిడిపి కార్యకర్తలు, నాయకులు గుర్తు చేసుకున్నారు. 2024లో చంద్రబాబే సీఎం కావాలని ప్రతినబూనారు. భావితరాల భవిష్యత్ చంద్రబాబే పలువురు ప్రశంసించారు. ఆంధ్ర రాష్ట్రానికి చంద్రబాబు లాంటి వ్యక్తి సీఎంగా ఉండటం అవసరం అని రాష్ట్ర ప్రజానీకం కోరుకుంటున్నారు. సైకో వద్దు... సైకిల్ ముద్దు అని నినదించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక చైతన్య ర్యాలీలు నిర్వహించారు. చంద్రబాబు నిండు నూరేళ్లు వర్థిల్లాలని దీవించారు.



## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన పరిటాల సునీత

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మాజీ మంత్రి పరిటాల సునీత గురువారం పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ, ఎంతో ముందు చూపు, విజన్ ఉన్న మహోన్నతమైన నాయకుడు చంద్రబాబు అని సునీత అన్నారు. 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి రాష్ట్రాన్ని అందరి సహకారంతో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని ఆమె అన్నారు. దేవుని చల్లని దీవెనలు, చంద్రబాబుపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

### రామకుప్పంలో...

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదినం సందర్భంగా రామకుప్పంలో టీడీపీ నాయకులు గురువారం ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. వైయస్సార్ సర్కిల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పల్గొని చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

### గిద్దలూరులో

ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి కార్యాలయంలో గురువారం టిడిపి ఇన్చార్జ్ ముత్తుకూరు అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టిడిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి అనే పదాన్ని తన చిరునామాలుగా మార్చుకున్న చంద్రబాబు నాయుడు మరింతకాలం జీవించాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చీరాల నియోజకవర్గంలో...

దార్శనికుడు, సంపద సృష్టికర్త, నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే భావితరాలకు భవిష్యత్తు అని చీరాల నియోజకవర్గ టిడిపి నాయకుడు సజ్జా వెంకటేశ్వర్లు అన్నారు. చంద్రబాబు 73వ జన్మదిన వేడుకలను ఆయన గురువారం ఘనంగా నిర్వహించారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ఆంధ్ర రాష్ట్రానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన మహానేత బాబు అని ఆయన అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న స్వర్గీయ ఎన్టీ రామారావు ఆశయ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రపంచ దేశాల్లో తెలుగువారికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చిన చంద్రబాబు నాయుడు అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి ఎంతయినా ఉందన్నారు. వైసీపీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దిగజార్చిన పరిస్థితులు చూస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పేద ముస్లిం షేక్ ఆదాంబ కి వ్యాపార నిమిత్తం తోపుడు బండిని ఆయన బహుకరించారు. అనంతరం దేశాయిపేటలోని సత్రం మల్లేశ్వరరావు అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈమని బాలు, రాయల శేషయ్య, గుత్తి శివయ్య, కలీముల్లా, వంక హరికృష్ణ, సజ్జ రవికుమార్, స్వామి పాల్గొన్నారు.

### పలమనేరులో..

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 73వ జన్మదిన వేడుకలు పలమనేరులో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మండల కేంద్రాలతో పాటు పట్టణం మరియు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి భారీ కేకును కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో మరియు నవ్యంధ్రప్రదేశ్ లో చేపట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆయన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో పనిచేయడం ఎంతో సంతోషదాయకమనే నాయకులు కొనియాడారు.



# సంపాదకీయం

పార్టీ పాటలు

## ఇంత బాగుంటే అప్పులు ఎందుకో?

భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే వరుసగా రెండో సంవత్సరంలో కూడా మన రాష్ట్రంలో అత్యధిక అభివృద్ధి పథంలో పరిగెడుతున్నదట. గత సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిఎస్టిడిపి రాష్ట్ర స్థూల ఆదాయం 16.2% పెరిగింది. దాని ముందు ఆర్థిక సంవత్సరంలో కూడా దేశంలో అత్యధిక వృద్ధి రేటు మనదేనట. 2021-22 లో 11. 33, 837 కోట్ల రూపాయలుగా ఉన్న జి ఎస్ డి పి 2022-23 వచ్చేసరికి రూప్ 13, 17, 728 కోట్లుగా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. వ్యవసాయంలో వృద్ధి 36.9 శాతం, పారిశ్రామిక వృద్ధి 23.36%, సేవారంగంలో వృద్ధి రేటు 40.45%. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంత బ్రహ్మాండంగా ఉంటే మనం ఎగిరి గంతెయ్యాలి కదా.. కానీ పరిస్థితి చూస్తే అధ్వానంగా ఉంది. సొంత ఆలయానికి మించి అలవిమాలిన అప్పులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. సందేహాస్పదమైన వృద్ధిరేటును అడ్డం పెట్టుకొని అప్పు మీద అప్పు చేయటం ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ఉద్యోగాలకు సకాలంలో జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు. డీఏ బకాయిల చెల్లింపు ఊసే లేదు. పదవి విరమణ చేస్తే గ్రాట్యుటీ బకాయిలు ఇవ్వడానికి సొమ్ములు లేవు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. సాగునీటి ప్రాజెక్టుల లో పురోగతి ఏమాత్రం కనిపించడం లేదు. రాజధాని లేదు. దాని నిర్మాణ పనులు జరగడం లేదు. అయినా అప్పులు చేయనిదే గడవని పరిస్థితి ఇదంతా చూస్తుంటే అగమ్య గోచరంగా ఉంది. మరి ప్రభుత్వం చెబుతున్న దేశంలోనే రికార్డ్ వృద్ధిరేటు 16.2% ఎక్కడికి వెళ్లింది. స్థూల ఆదాయం 16.2 శాతం పెరిగిందని అంటారు. పరిస్థితి ఇలా ఉంటే లక్ష కోట్ల వరకు అప్పు చేయవలసిన అవసరం ఎందుకొచ్చింది? రాష్ట్ర సొంత ఆదాయంలో మాత్రం ఆ మేరకు వృద్ధి ఏమాత్రం కనిపించడం లేదు. రాష్ట్ర జిఎస్టి డిపి ఆ మేరకు పెరగడం లేదు. అప్పులు చేయనిదే ముందుకు వెళ్లలేని పరిస్థితి. జెన్కో చేత లిక్కర్ బాండ్లు కొనిపిస్తే గాని ప్రభుత్వం ముందుకు నడవని దయనీయ పరిస్థితి. చెత్త మీద కూడా పన్ను వసూలు చేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చిన పంచాయతీ నిధులను లాగేస్తున్నారు. అయితే ఈ మొత్తాలను బయట ఖర్చుపెట్టిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదు. మరి ఎక్కడి నుంచి వచ్చాయి దేశంలోనే రికార్డ్ స్థాయిలో జి ఎస్ టి డి పి అంచనాలు. ఈ ప్రభుత్వం చెప్తున్నా ఈ వృద్ధి అంతా అసలు నిజమేనా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

ముందుగా మన ప్రభుత్వ రాబడి విషయానికి వస్తే 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర అప్పులకు, సొంత ఆదాయానికి అసలు పొంతన కనిపించడం లేదు.2021-22లో 94,751 కోట్ల ఆదాయం (ఫిబ్రవరి వరకు) అదే 2022-23లో 1,04, 255 కోట్ల ఆదాయం అంటే సొంత ఆదాయంలో పెరుగుదల 10 శాతం మాత్రమే నని స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ వృద్ధి కూడా మద్యం అమ్మ కాలు పెరిగినందువలోనట. 2021-22 ఫిబ్రవరి దాకా ఉన్న 11, 954 కోట్ల ఆదాయం 2022-23కి 13,599 కోట్లు అంటే 2 వేల కోట్లు, దానిమీద జిఎస్టి ఇంకొక రెండు వేల కోట్లు వెరిసి 4000 కోట్లు ఆదాయం వచ్చింది. మద్యం ధరలు పెంచకుండా ఉంటే ఇంత జిఎస్టి ఎక్సైజ్ ఆదాయం వచ్చేది కాదు. అప్పుడు జిఎస్టి వృద్ధి రేట్లు కేవలం 6% అవుతుంది కదా. రాష్ట్ర సొంత ఆదాయం కేవలం 6% ఆరు శాతం మాత్రమే అదే ఉత్పాదక రంగంలో ఉంటే మరి జిఎస్ డిపి మాత్రం 16.2 శాతం ఎలా వస్తుంది. మూలధన వ్యయానికి వస్తే రాష్ట్రంలో ప్రాజెక్టులు, రోడ్లు మౌలిక సౌకర్యాలపై విపరీతంగా ఖర్చు పెట్టేసారని దానివల్ల ఆర్థిక రంగంలో వి పరీతంగా డబ్బు చలామణి అయిందని అనుకున్నా లేదా చేతులు మారిందని భావించిన ఆ కారణంగా ప్రతిసారి పన్నులు వచ్చాయని స్థూల ఉత్పత్తి పెరిగిందని వాదించాలని అనుకున్నా 2022-23లో మూలధనం కింద వేసిన అంచనా 29, 916 కోట్లు ఫిబ్రవరి దాకా ఖర్చు పెట్టింది 7,780 కోట్లు మాత్రమే అంటే కేవలం నాలుగు శాతం అన్నమాట. ఈ 7,880 కోట్లతోనే రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక సౌకర్యాలు, పాఠశాల నిర్మాణాలు నాడుబ నేడు లో సమస్తం ఖర్చుపెట్టిన మొత్తం మాత్రమే కావటం గమనార్హం మరి దీనిలో కాంట్రాక్టర్లకు చెల్లించింది ఎంతో తెలియదు. అసలు ఖర్చే పెట్టినప్పుడు. పెట్టుబడి ఎంత తక్కువగా ఉన్నప్పుడు ఆర్థిక రంగంలో క్రయవిక్రయాలు ఎక్కడ జరుగుతాయి. స్టీలు, సిమెంటు లాంటి భారీ విక్రయాలు జరిగితేనే కదా ఆస్తుల కల్పన జరిగేది. ఇటువంటి పరిస్థితుల్లో 16.2 శాతం జీఎస్ టీడిపి ఎక్కడి నుంచి వచ్చిందో అర్థం కావడం లేదు. బటన్ నొక్కుడు సబ్సిడీల కోసం ఖర్చు పెట్టింది 22,765 కోట్లు గత సంవత్సరం ఇదే కాలానికి 17,234 కోట్లు అంటే 25 శాతం పైనే ఖర్చు పెట్టారు. కానీ ఇది కూడా డొల్ల వాదనే, ఎందుకంటే నవరత్నాలు స్కీములో చాలా వాటికి ఇంతకు ముందు ఉన్న పేర్లు మార్చి జగనన్న పేరు తగిలించారు. ఈ నేపథ్యంలో పలు ఆర్థిక నిపుణులతో కమిటీ వేసి ప్రజల అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## రాష్ట్రంలో దొంగలు పడ్డారు

**విశాఖలో కాపురం పెడతాననడం జగన్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే**



అధికారంలోకి వచ్చాక అరాచకం తప్పించి అభివృద్ధి ఊసే ఎత్తని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విశాఖలో కాపురం పెడతాననడం ఎవరిని ఉద్ధరించడానికి? నాలుగేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని తాడేపల్లి నేలమాళిగలు నింపుకున్నది చాల్లేదా అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ప్రకటనలో ప్రశ్నించారు. ఇప్పటికే మూడు రాజధానుల పేరుతో ప్రజా రాజధాని అమరావతిని చంపేశారు. విశాఖలో రాజధాని మాటున రూ. 40 వేల కోట్లు కొల్లగొట్టారు. కొండలు, గుట్టలు అనే తేడా లేకుండా కబ్జా చేసేశారు. దోచుకున్నది సరిపోక మళ్లీ విశాఖలో కాపురం అంటున్నారా? మీరు మోపిన ధరల భారంతో , పన్నుల మోతతో పేదలు కడుపునిండా తిండి తినే పరిస్థితి లేదు. ఈ నాలుగేళ్లలో కొత్త పరిశ్రమల ఊసే లేదు. జే ట్యాక్స్ చెల్లించలేక పారిశ్రామికవేత్తలు పారిపోయారు. ఉద్యోగాలు లేక యువత అల్లాడిపోతున్నారు. జాబ్ క్యాలెండర్ అంటూ నాలుగేళ్ల నుంచి అరచేతిలో వైకుంఠం చూపిస్తూనే ఉన్నారు. చేసిన అరాచకాలు చాలక విశాఖ వెళతారా?

గత ప్రభుత్వంలో చంద్రబాబు గారు పేదల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాల్లో కొన్నింటిని నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి మరికొన్నింటికి పేర్లు మార్చుకోవడం మినహా మీరు చేసింది ఏముంది జగన్ రెడ్డి గారూ? రాష్ట్రానికి పెట్టుబడుల వరద అని మంత్రులు ఆర్భాటపు ప్రకటనలు ఇస్తున్నారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డేమో... నిధుల్లేక పథకాలు వాయిదా వేశామంటున్నారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, అసమర్థ పాలన వల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది. పథకాల మాటున భారీ అవినీతికి పాల్పడి, దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి, రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచున నిలబెట్టింది జగన్ రెడ్డి కాదా? ఈ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన అప్పు అక్షరాలా రూ. 7 లక్షల కోట్లు. ఈ అప్పుల వల్ల ఒక్కో కుటుంబంపై రూ. 4న్నర లక్షల భారం పడింది. అప్పులు తెచ్చి, సొంత ఖజానా నింపుకోడం మినహా గజం అభివృద్ధి చేయని ముఖ్యమంత్రి కల్లబొల్లి మాటలతో ఇంకెన్నాళ్లు ప్రజలను మోసం చేస్తారు?

పాత పథకాలకు కొత్త పేర్లు పెట్టడం, టీడీపీ కట్టిన భవనాలకు వైసీపీ రంగులు వేయడం మినహా వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసింది? పోర్టుల పేరుతో నాలుగేళ్లుగా హడావుడి చేస్తున్నారేకానీ ఒక్కటైనా పూర్తి చేశారా?కడప స్టీల్ ప్లాంట్ కు సీఎం జగన్ ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తారు? గత టీడీపీ ప్రభుత్వం కడప స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసి భూములు కూడా కేటాయించింది. కొత్తగా మీరు చేసిందేంటో సమాధానం చెప్పగలరా అన్నారు.

## రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను తరిమివేస్తున్న జగన్: అమర్‌నాథ్ రెడ్డి

దేశంలోనే అత్యధిక పెట్టుబడులను రాష్ట్రం ఆకర్షించిందంటూ జగన్ రెడ్డి మోసపు ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి ఆరోపించారు. ముడుపులు, రాజకీయ కక్షల కోసం నాలుగేళ్లుగా పరిశ్రమలపై దాడులు, విధ్వంసాలు తప్ప రాష్ట్రంలో కొత్తగా ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. ఉన్న పరిశ్రమలే ఒక్కోటి రాష్ట్రం నుంచి తరలివెళ్తున్నాయి. వాస్తవాలను కప్పిపుచ్చి యువతను మోసగిచ్చేందుకు తన కరపత్రిక ద్వారా అబద్ధాలు వల్లెవేస్తున్నారు. జగన్ రెడ్డి మోసానికి వివేకానందరెడ్డి హత్య ఏధంగా కేసు స్టడీగా మారిందో.. పెట్టుబడులపైన జగన్మోసపు రెడ్డి వల్లెవేసే అబద్ధాలు కూడా ఓ కేస్ స్టడీ. జగన్ రెడ్డి ఫేక్ ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని గ్రహించాలి. వైకాపా ప్రకటనః పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ నెం.1 వాస్తవం- గత ప్రభుత్వంలో ఎంవోయూలు చేసుకుని పనులకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ముడుపుల కోసం తరిమేయడంతో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. ఈ నాలుగేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము జగన్ రెడ్డికి ఉందా? వైకాపా ప్రకటనః306 ప్రాజెక్టులకు సంబంధించి రూ.7.65 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. వాస్తవం- లేపాక్షి నాలెడ్జ్ హబ్, రస్ అల్ ఖైమా బాక్సైట్ లతో ఆనాడు ఏవిధంగా ఫేక్ ఎంవోయూలు చేసుకున్నారో.. నేడు ఎన్నికల స్టంట్ కోసం విశాఖలో పెట్టుబడుల సదస్సు నిర్వహించి, ఆ పేరుతో 9 లక్షల ఎకరాలు స్వాహాకు తెరతీశారు. ఇండోసోల్ మార్కెట్ క్యాపిటల్ రూ.123 కోట్లు. అలాంటి కంపెనీ రూ.76వేల కోట్ల పెట్టుబడి సాధ్యమేనా? ఇది జగన్ రెడ్డి బినామీ కాదా? రీ న్యూ పవర్ మార్కెట్ క్యాపిటల్ రూ.9 వేల కోట్లు. అలాంటి కంపెనీ రూ.97 వేల కోట్ల పెట్టుబడి ఎలా సాధ్యం? మూడేళ్ల క్రితం ప్రారంభించి. రూ.500 కోట్లు కూడా టర్నోవర్ లేని షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ ఏకంగా రూ.8,855 కోట్లు పెట్టుబడి పెడుతోందని చెప్పడమే ఎంవోయూల తంతు ఏవిధంగా జరిగిందో తేటతెల్లమైంది. ఇది అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ కాదా? షెల్ కంపెనీలు, ఫేక్ ఇన్వాయిస్ లు సృష్టించడంలో ఆరితేరిన జగన్ రెడ్డి.. గ్లోబల్ సమ్మిట్ పేరుతో ఫేక్ ప్రకటనలు చేశారు. ఇప్పుడు కూడా పెట్టుబడుల్లో అగ్రగామి అంటూ దుష్ప్రచారానికి దిగారు. విశాఖలో నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ కాదు... గోబెల్స్ సమ్మిట్. చంద్రబాబు పాలనలో 5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 5,13,351 మందికి ఉద్యోగాలు వచ్చాయని శాసనమండలి సాక్షిగా జగన్ రెడ్డి పరిశ్రమల మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ప్రకటించారు.



ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

నిత్య శ్రామికుడు, పోరాట యోధుడు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేస్తున్న నిత్యకృషీవలుడు తెలుగుదేశం అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు

- వంగలపూడి అనిత



# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా. చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు గురువారం అరకులోయ మండలంలోని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు పాల్గొని సంయుక్తంగా కేక్ కట్ చేసి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి. అబ్రహం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తోపాటు నాయకులకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర మళ్లీ అభివృద్ధి చెందాలంటే 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో..

పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం వినుకొండ మాజీ శాసన సభ్యులు జీ. వి. ఆంజనేయులు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినవేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు. అభిమాను ల సమక్షంలో కేక్ కట్ చేసి, కారంపూడి రోడ్ లోని మార్టిన్ కాలనీలో అన్నదానంతో పాటు పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాసరావు. చిట్టిబాబు. వినుకొండ నియోజకవర్గం టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను దత్తత తీసుకున్న పల్లా

నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా నిరుపేద పిల్లలను దత్తత తీసుకొని తన మంచి మనసును చాటుకున్నరు. విశాఖపట్నం గాజువాక పెదగంట్యాడ 75 వ వార్డు ముసలి ఐడి పాలెం గ్రామంలో నివసిస్తున్న శివలక్ష్మి (29) భర్త రెండు సంవత్సరాల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో అకస్మాత్తుగా మరణించడం జరిగింది వాళ్లకు ఇద్దరు పిల్లలు దుర్గ(9) సాయి (6) వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న పల్లా శ్రీనివాస్ వాళ్లకు ధైర్యం చెప్పి పిల్లలు ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు తనే చదివిస్తానని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమానికి తెలుగుదేశం నాయకులు భారీగా హాజరయ్యారు.

## పెనుకొండలో...

శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. నియోజకవర్గ ఇన్చార్జి బి. కె. పార్థసారథి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను బి. కె. పార్థసారథి కట్ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉన్న సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, ఐదు మండలాల కన్వీనర్లు, నియోజకవర్గ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ





సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, మహిళా నాయకులు, యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్.బి.కె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో..

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా గురువారం ధర్మవరం యన్. బి. కె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమంలోని జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు ఆహార పొట్లాలు, పండ్లు పంచి పెట్టారు. బర్త్ డే కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో యన్. బి. కె. హరి, రమేష్, ముత్యాలు, కుల్లాయప్ప, తేజ, గంగాధర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ రక్తదాన శిబిరం

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జయంతి సందర్భంగా టిడిపి శ్రేణులు రక్తదాన శిబిరం నిర్వహించారు. గురువారం ఆముదాలవలస పట్టణంలోని శారద కళ్యాణ మండపంలో చంద్రబాబు నాయుడు జయంతి సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరం లో సుమారు 70 మంది రక్తదానం చేశారు. జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు ఆముదాలవలస మాజీ శాసనసభ్యులు కూన రవికుమార్ ఆధ్వర్యంలో ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలోగల పొందూరు, బూర్జ, ఆముదాలవలస సరుబుజ్జిలి మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు తరలి రావడంతో భారీ సంఖ్యలో రక్త నిల్వలు సేకరించారు. శ్రీకాకుళం రెడ్



క్రాస్ సొసైటీ వైద్య బృందం డాక్టర్ భాను సాయి కోఆర్డినేటర్ కే సత్యనారాయణ , రెడ్ క్రాస్ సభ్యులు బి. చిన్మయరావు, మహేష్, కళ్యాణ్ , సూర్య తదితరులతో పాటు టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



భీమవరం పట్టణంలో రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముస్లిం సోదర సోదరీమణులు పండుగ వేడుకలను కుటుంబంతో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింలకు రంజాన్ తోఫా నిలిపివేసిందన్నారు.

## బాలకృష్ణ సినిమా వేడుకల నిరాకరణ పై టిడిపి నాయకుల ఆగ్రహం

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన వీర సింహారెడ్డి చిత్రం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూపురం పట్టణంలోని ఎంజీఎం మైదానంలో సంబరాలు జరుపుకునేందుకు మున్సిపల్ అధికారులను కోరారు. కానీ మున్సిపల్ అధికారులు నిరాకరించడంతో టిడిపి నాయకుల ఆగ్రహానికి గురై మున్సిపల్ కార్యాలయం ముందు బైపాస్ రోడ్డులో రాస్తారోకో చేపట్టారు. వెంటనే కార్యక్రమం నిర్వహించడానికి అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాతో దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మాదక ద్రవ్యాలను దేశం నుంచి తరిమివేయాలని, అంతవరకు విశ్రమించవద్దని కేంద్ర హోంశాఖామంత్రి దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యవ్యాపారులపై కఠినంగా వ్యవహరించాలి.

- అమిత్ షా, కేంద్ర హోంశాఖామంత్రి

# రాహుల్‌కు సూరత్ కోర్టులో చుక్కెదురు

- శిక్షపై స్టేకు న్యాయమూర్తి నిరాకరణ
- రాహుల్ పిటిషన్ తోసివేత

తనకు విధించిన శిక్షపై స్టే కోరుతూ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి గురువారం సూరత్ కోర్టులో చుక్కెదురైంది. ఆయన పిటిషన్‌ను తిరస్కరిస్తూ, శిక్షపై స్టే మంజూరు చేసేందుకు న్యాయమూర్తి నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. 'మోదీ ఇంటిపేరు' పై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సూరత్ న్యాయస్థానం ఆయన్ని దోషిగా నిర్ధారించింది. దోషిగా నిర్ధారించడంపై స్టే కోసం గాంధీ చేసిన దరఖాస్తును అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి ఆర్‌పీ మొగేరా తిరస్కరించారు. ఇది అనుమతించినట్లయితే ఆయన పార్లమెంటు సభ్యునిగా తిరిగి నియమించటానికి మార్గం సుగమం చేస్తుంది. చట్టం ప్రకారం ఇప్పటికీ అందుబాటులో ఉన్న అన్ని ఎంపికలను పొందడం కొనసాగిస్తామని కాంగ్రెస్ గురువారం తెలిపింది. 'చట్టం ప్రకారం మాకు ఇంకా అందుబాటులో ఉన్న అన్ని ఎంపికలను మేము కొనసాగిస్తా'మని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ట్వీట్‌లో తెలిపారు. రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన తరపు న్యాయవాది తన అప్పీల్‌తో పాటు రెండు దరఖాస్తులను దాఖలు చేశారు. వాటిలో ఒకటి బెయిల్ కోసం కాగా, మరొకటి అప్పీల్ పరిష్కారమయ్యేంత వరకు శిక్షపై స్టే విధించాలనేది. ఏప్రిల్ 3న రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు చేస్తూ, తన నేరారోపణను నిలుపుదల చేయాలంటూ కాంగ్రెస్ నాయకుడి అభ్యర్థనపై విచారణ కోసం ఫిర్యాదుదారు భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎమ్మెల్యే పూర్ణేష్ మోదీకి, రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత, గురువారం తిరస్కరించిన దోషిగా నిలుపుదల కోసం రాహుల్ చేసిన దరఖాస్తుపై కోర్టు ఏప్రిల్ 13న తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 499, 500 (పరువు



నష్టం) కింద ఈ కేసులో దోషిగా నిర్ధారించిన తరువాత రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై రాహుల్ గాంధీ చేసిన ప్రధాన అప్పీల్‌ను కోర్టు తదుపరి విచారిస్తుంది. 52 ఏళ్ల రాజకీయ నాయకుడు 2019లో కేరళలోని వాయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అయితే బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోదీ దాఖలు చేసిన కేసులో దిగువ కోర్టు గత నెలలో రెండేళ్ల జైలు శిక్ష విధించిన ఒక రోజు తర్వాత అనర్హుడయ్యాడు.

## అమర్త్యసేన్‌కు ఆరు వరకు విశ్వభారతి గడువు



- అక్రమిత భూమి ఖాళీ చేయాల్సిందే

నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ అనధికారికంగా ఆక్రమించుకున్నారని ఆరోపించిన 13 దశాంశాల భూమిని మే 6లోగా లేదా ఏప్రిల్ 19న చివరి ఉత్తర్వులు వెలువడిన 15 రోజుల్లోగా ఖాళీ చేయాలని విశ్వభారతి విశ్వవిద్యాలయం తొలగింపు ఉత్తర్వులో కోరింది. మే 6లోగా 13 దశాంశాల భూమిని ఖాళీ చేయాలని అమర్త్యసేన్‌కు విశ్వభారతి యూనివర్సిటీ చెప్పింది. యూనివర్శిటీ నుంచి వచ్చిన నోటీసులో 'అమర్త్య కుమార్ సేన్, సంబంధిత వ్యక్తులందరూ అవసరమైతే, అవసరమైన బలాన్ని ఉపయోగించడం ద్వారా పేర్కొన్న ప్రాంగణం నుంచి బలవంతంగా తీసుకుంటా'మని యూనివర్సిటీ నోటీసులో స్పష్టం చేసింది.

## తమిళనాడు బీజేపీ చీఫ్‌కు పరువునష్టం నోటీసు

తనపై నిరాధారమైన, పరువుకు నష్టం కలిగేలా ఆరోపణలు చేశారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైకు రాష్ట్ర మంత్రి ఉదయనిధి నోటీసులు పంపించారు. సీఎం స్టాలిన్, ఆయన కుటుంబసభ్యుల ఆస్తులు ప్రస్తావిస్తూ, సీఎం కుమారుడు, మంత్రి ఉదయనిధికి రూ.2,039 కోట్ల ఆస్తులున్నాయని ఇటీవల అన్నామలై చెప్పారు. ఈ వ్యవహారంపై ఉదయనిధి తరఫున సీనియర్ న్యాయవాది పి.విల్సన్ ద్వారా అన్నామలైకు నోటీసులు పంపారు. 48 గంటల్లో అన్నామలై క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో రూ.50 కోట్ల పరిహారం చెల్లించాలని కోరుతూ కేసు దాఖలు చేస్తామని మంత్రి ఉదయనిధి నోటీసుల్లో హెచ్చరించారు.

## పుల్వామా ప్రశ్నలకు జవాబివ్వాలి : మమత

2019 పుల్వామా దాడిపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం మళ్లీ డిమాండ్ చేశారు. ఉగ్రవాదంలో 40 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్ల మరణానికి కేంద్రం వైఫల్యాలను నిందించిన జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ అభిప్రాయాలు ప్రతిధ్వనించిన ఇటీవలి వ్యాఖ్యలను కూడా ఆమె ప్రస్తావించారు. దాడి. 'ఈ రోజు, వారు మన చరిత్రను, రాజ్యాంగాన్ని మార్చడంలో బిజీగా ఉన్నారు. వారు సభలోని ఏ ప్రశ్నలకు సమాధానం ఇవ్వరు లేదా దానిని పనిచేయనివ్వరు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఉండటానికి, వారు



ఎన్‌కౌంటర్లు సృష్టిస్తారని ఆమె ధ్వజమెత్తారు. 'పుల్వామా దాడుల్లో మాజీ గవర్నర్ (మాలిక్) సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ఆర్మీ చీఫ్ (జనరల్ రాయ్‌చౌదరి) కూడా పుల్వామా ఘటన వెనుక నిజానిజాలు తెలుసుకోవాలనుకుంటున్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? పుల్వామా కాదా? నిఘా వైఫల్యమా?' అని మమత ప్రశ్నించారు.

## రాజ్‌నాథ్ సింగ్‌కు కోవిడ్ పాజిటివ్



రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కోవిడ్ పాజిటివ్ స్వల్ప స్వల్ప లక్షణాలు కనిపించడంతో ప్రస్తుతం హోం క్వారంటైన్‌లో ఉన్నారు. గురువారం ఢిల్లీలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కమాండర్స్ కాన్ఫరెన్స్‌కు హాజరు కావాల్సి ఉంది, అయితే వైరస్ కోసం పాజిటివ్ పరీక్షించడంతో కార్యక్రమాన్ని మానుకున్నారు. వైద్యుల బృందం ఆయనను పరీక్షించి విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు రక్షణ శాఖ తెలిపింది.

## విచారణకు ఛోటా రాజన్ సహాయకుడిని రప్పించిన సిబిఐ

గ్యాంగ్‌స్టర్ ఛోటా రాజన్ ఆర్థిక వ్యవహారాల హ్యాండ్లర్ సంతోష్ మహదేవ్ సావంత్‌ను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇండియా (సిబిఐ), ముంబై క్రైమ్ బ్రాంచ్ సంయుక్త ఆపరేషన్‌లో సింగపూర్ నుండి భారతదేశానికి రప్పించారు. అతణ్ణి అబూ సావంత్ అని కూడా పిలుస్తారు. సింగపూర్‌లో నివాసముంటున్న సావంత్ హోటల్ వ్యాపారి వేషంలో ఛోటా రాజన్ వద్ద పనిచేస్తున్నాడు.

## ప్రపంచ సమస్యలకు 'బుద్ధుడు' పరిష్కారం

యుద్ధం, ఆర్థిక అస్థిరత, తీవ్రవాదం, మతపరమైన తీవ్రవాదం, వాతావరణ మార్పుల వంటి సవాళ్లతో నేడు ప్రపంచం సతమతమవుతోందని, ఈ సమస్యలకు బుద్ధ భగవానుడి బోధనలలే పరిష్కారం చూపుతాయని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అన్నారు. ఢిల్లీలో జరిగిన గ్లోబల్ బౌద్ధ శిఖరాగ్ర సదస్సు ప్రారంభ సెషన్‌లో ఆయన ప్రసంగిస్తూ, ప్రజలు, దేశాలు తమ ఆసక్తితో పాటు ప్రపంచ ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదలు, వనరుల కొరత ఉన్న దేశాల గురించి ప్రపంచం ఆలోచించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. బుద్ధుడు చూపిన మార్గాన్ని భారతదేశం అనుసరిస్తోందని, భూకంపం సంభవించిన తర్వాత టర్కీ సహా ఇతరులకు దేశం సహాయం చేసిందని, ప్రతి మనిషి బాధను అది తన బాధగా భావించిందని మోదీ నొక్కి చెప్పారు. బుద్ధుని ఆలోచనలను ప్రచారం



చేయడానికి, బౌద్ధమతానికి గుజరాత్‌లోని తన జన్మస్థలం. తన లోక్‌సభ నియోజకవర్గం వారణాసితో ఉన్న లోతైన సంబంధాలను ఎత్తిచూపేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ఏప్రిల్ 20, 21 తేదీల్లో అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య సహకారంతో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తోంది. రెండు రోజుల సదస్సును "సమకాలీన సవాళ్లకు ప్రతిస్పందనలు: ప్రాక్సిస్‌కు తత్వశాస్త్రం". అనే అంశంపై నిర్వహిస్తున్నారు.

## లండన్‌కు పారిపోతున్న అమృతపాల్ సింగ్ భార్య అదుపులోకి!

ఖలిస్తానీ వేర్పాటువాద నాయకుడు అమృతపాల్ సింగ్ భార్య కిరణ్‌దీప్ కౌర్ గురువారం లండన్‌కు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అమృత్‌సర్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. కిరణ్‌దీప్‌ను ఇప్పుడు కస్టమ్స్ అధికారులు ప్రశ్నిస్తున్నారని వర్గాలు తెలిపాయి. మార్చిలో అమృతపాల్ సింగ్ కార్యకలాపాలకు విదేశీ నిధులు సమకూర్చిన ఆరోపణలపై ఆమెను జల్లుపూర్ ఖేడా గ్రామంలో ప్రశ్నించారు.

## దేశంలో వడగాల్పుల 'డేంజర్‌జోన్'

కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలోని 90% పైగా ప్రాంతాలు వడగాల్పుల ప్రభావాల డేంజర్ జోన్‌లో ఉన్నాయి. ఈ ప్రభావం ఢిల్లీలో ఎక్కువగా ఉంటుంది.

సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళలు, పిల్లలు సహా కనీసం తొమ్మిది మంది పాకిస్తానీ ఉమ్రా యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. వివరాల ప్రకారం, రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది పాకిస్తానీ పౌరులు మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారు.



# యెమెన్‌లో తొక్కిసలాట

## 85 మంది మృతి
## 322 మందికి గాయాలు

సనా - యెమెన్ రాజధాని సనాలో గురువారం జరిగిన ఒక దాతృత్వ పంపిణీ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో కనీసం 85 మంది మరణించారు మరియు 322 మందికి పైగా గాయపడ్డారు. ఈ విషయాన్ని హౌతీ భద్రతా అధికారి ధ్రువీకరించారు. అరేబియా ద్వీపకల్పంలోని అత్యంత పేద దేశాన్ని తాకిన తాజా విషాదం ముస్లింల సెలవుదినం ఈద్ అల్-ఫితర్. ఇది పవిత్ర రంజాన్ మాసం ముగింపును సూచిస్తుంది. 5,000 యెమెన్ రియాల్స్ (యుఎస్‌డి 13) విరాళాలను స్వీకరించడానికి వందలాది మంది ప్రజలు పాఠశాలలో గుమిగూడారని ఏబీసీ నెట్.ఏయూ నివేదించింది. మృతులు మరియు గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. పంపిణీ బాధ్యులను అదుపులోకి తీసుకున్నట్లు అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపినట్లు తిరుగుబాటుదారుల సబా వార్తా సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. సంస్థ లేదా మంత్రిత్వ శాఖ సహకారం లేకుండా స్థానిక వ్యాపారులు యాదృచ్ఛికంగా నగదు పంపిణీ చేస్తున్న సమయంలో తొక్కిసలాట కారణంగా ఈ విపత్తు సంభవించిందని గ్రూప్ అంతర్గత మంత్రిత్వ శాఖ పేర్కొన్నట్లు హౌతీ-రన్ అల్-మసీరా పేర్కొంది. సమన్వయం



లేని డబ్బు పంపిణీకి కారణమైన ఇద్దరు వ్యాపారులను అధికారులు అదుపులోకి తీసుకున్నారని, ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నారని మంత్రిత్వ శాఖ ప్రతినిధి అబ్దుల్ ఖలీక్ అల్-అజ్రీ టీవీకి తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారాల్లో ప్రసారమైన వీడియోలు పెద్ద కాంప్లెక్స్ వద్ద నేలపై పడి ఉన్న మృతదేహాలను చూపించాయి. ఎటుచూసినా శవాల గుట్టలతో ఆ ప్రాంతమంతా బీభత్సంగా ఉంది. అనేక సంవత్సరాల సంఘర్షణలతో పేదరికంలో ఉన్న అనేక మంది యెమెన్లు, ముస్లింలకు అత్యంత ముఖ్యమైన పండుగల్లో ఒకటైన ఈద్ అల్-ఫితర్



సమీపిస్తున్నందున ప్రాథమిక అవసరాల కోసం స్వచ్ఛంద కేంద్రానికి తరలివచ్చారు. 2014 చివరి నుంచి యెమెన్ అంతర్యుద్ధంలో చిక్కుకుంది.
ఇరాన్-మద్దతుగల హౌతీ మిలీషియా అనేక ఉత్తర ప్రావిన్సులపై నియంత్రణను స్వాధీనం చేసుకుంది. సౌదీ మద్దతు ఉన్న యెమెన్ ప్రభుత్వాన్ని రాజధాని సనా నుంబలవంతంగా బయటకు పంపింది. యుద్ధం పదివేల మందిని చంపింది. నాలుగు మిలియన్ల మందిని నిరాశ్రయులను చేసింది. యెమెన్‌ను ఆకలి అంచులకు నెట్టింది.

# నాణ్యమైన వర్క్ ఫోర్స్!

## భారత్‌ను తక్కువ చేసిన చైనా

బీజింగ్ - 142.86 కోట్ల జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా చైనాను భారత్ అధిగమించిందని ఐక్యరాజ్య సమితి గణాంకాల నేపథ్యంలో ప్రపంచంలోనే అత్యంత నైపుణ్యం కలిగిన నాణ్యమైన శ్రామిక శక్తి 900 మిలియన్ల మందితో తమే ముందున్నామని చైనా ప్రకటించింది. ఈ విధంగా అత్యధిక నాణ్యమైన శ్రామిక శక్తి తమ సొంతమన్నట్టుగా భారత్‌ను తక్కువ అంచనావేస్తూ బుధవారం చైనా ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ తాజా గణాంకాల ప్రకారం, భారతదేశం 142.86 కోట్ల మందితో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా చైనాను అధిగమించింది. 142.57 కోట్ల జనాభా ఉన్న చైనా ఇప్పుడు రెండో అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని యుఎన్ ప్రపంచ జనాభా డాష్‌బోర్డ్ చూపించింది. ఈ అంశంలో చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్



వెన్బిన్ 'జనాభా డివిడెండ్ పరిమాణంపై మాత్రమే కాకుండా నాణ్యతపై కూడా ఆధారపడి ఉంటుం'దని వ్యాఖ్యానించారు. ఐరాస కొత్త నివేదిక ప్రకారం, భారతదేశ జనాభాలో 25 శాతం మంది 0-14 సంవత్సరాల వయసులో ఉన్నారు. 18 శాతం మంది 10 నుంచి 19 సంవత్సరాల వయసులో ఉన్నారు. 26 శాతం మంది 19 నుంచి 24 సంవత్సరాల వయసు వారు, 68 శాతం 15 నుంచి 64 సంవత్సరాల వయసులో శాతం, 65 సంవత్సరాల కంటే ఎక్కువ 7 శాతం మంది ఉన్నారు.

## సూకీపై విచారణకు సుప్రీం అంగీకారం

నైపిడా(మయన్మార్) - జైలు శిక్ష అనుభవిస్తున్న మయన్మార్ పౌర నాయకురాలు ఆంగ్ సాన్ సూకీపై విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించింది. మిలటరీ పాలనలో ఉన్న మయన్మార్‌లోని సుప్రీం కోర్ట్ అవినీతికి, ఎన్నికల, రాష్ట్ర రహస్య చట్టాలను ఉల్లంఘించినందుకు పదవీచ్యుత నాయకుంది.ందు ఆంగ్ సాన్ సూకీ చేసిన అప్పీల్‌ను విచారించనుందని తెలుస్తోంది. 77 ఏళ్ల నోబెల్ గ్రహీత డజనుకు పైగా కేసుల్లో దోషులుగా తేలిన తర్వాత 33 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నారు. తనను శిక్షించడం అసంబద్ధమని ఆమె తేల్చిచెప్పారు. ఆమె రాజకీయ జీవితాన్ని నాశనం చేయడానికి



జుంటా కుట్ర చేశారని ఆమె మిత్రులు చెప్పారు. సూకీ మాజీ పాలక నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ పార్టీ నవంబర్ 2020లో భారీ మెజారిటీతో తిరిగి ఎన్నికల్లో గెలిచింది.
అయితే సైన్యం మూడు నెలల తర్వాత తిరుగుబాటు సమయంలో ఆమెను అరెస్టు చేసింది అడ్రస్ లేని అక్రమాలను పేర్కొంటూ ఓటును రద్దు చేసింది.

## కె- పాప్ స్టార్ మూన్‌బిన్ అనూహ్య మరణం




సియోల్ - బాయ్ బ్యాండ్ ఆస్ట్రో సభ్యుడు, కె-పాప్ స్టార్ మూన్‌బిన్ మరణించాడని అతని మ్యూజిక్ లేబుల్, దక్షిణ కొరియా పోలీసులు గురువారం తెలిపారు.
అభిమానుల మనసులో తీరని శోకాన్ని మిగిల్చి మూన్‌బిన్ బుధవారం మరణించాడు. 25 ఏళ్ల గాయకుడు బుధవారం అర్ధరాత్రి దక్షిణ సియోల్‌లోని అతని ఇంటిలో చనిపోయారని జాతీయ పోలీసు ఏజెన్సీ ప్రతినిధి చెప్పారు. ఫౌల్ ప్లేకి ఎటువంటి ఆధారాలు లేవని తెలిపారు. మూన్‌బిన్ లేబుల్ ఫాంటాజియో మ్యూజిక్ కూడా అతని మరణాన్ని ధ్రువీకరిస్తూ గురువారం ఒక ప్రకటనను విడుదల చేసింది. కానీ కారణాన్ని వెల్లడించలేదు. అతను చిన్న వయసులోనే ఫాంటాజియో ట్రైనీ ప్రోగ్రామ్‌లో చేరాడు. మరణానికి ముందు మూన్‌బిన్ %డ% సన్హా రాబోయే డ్రీమ్ కాన్సర్ట్‌లో ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. దక్షిణ కొరియాలో అతిపెద్ద కె-పాప్ ఉమ్మడి కచేరీలలో ఇది ఒకటి.

## సుప్రీం చీఫ్‌ను కట్టడి చేసే బిల్లుకు అధ్యక్షుడు నో!

ఇస్లామాబాద్ - సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధికారాలను అరికట్టేందుకు ఉద్దేశించిన బిల్లును పాకిస్థాన్ అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ బుధవారం పార్లమెంటుకు తిరిగి పంపారు. 'చట్టం యోగ్యత, బిల్లు చెల్లుబాటు అంశం ఇప్పుడు దేశంలోని అత్యున్నత న్యాయ ఫోరమ్‌లో ఉంది. దానికి దీటుగా తదుపరి చర్య ఏదీ కోరదగినది కాదని అధ్యక్షుడు పేరొన్నట్లు పత్రిక పేర్కొంది. సుప్రీం కోర్ట్ (ప్రాక్టీస్ అండ్ ప్రొసీజర్) బిల్లు 2023 పేరుతో రూపొందించబడిన ఈ బిల్లు, వ్యక్తిగత హోదాలో సుమోటో నోటీసు తీసుకునే అధికారాలను హరించడం, కేసుల విచారణ కోసం న్యాయమూర్తుల ప్యానెల్‌ను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఉక్రెయిన్‌కు అమెరికా కొత్త ఆయుధ ప్యాకేజి

వాషింగ్టన్ - రష్యా దండయాత్రకు వ్యతిరేకంగా దేశం ఎదురుదాడికి సిద్ధమవుతున్న నేపథ్యంలో వైట్ హౌస్ ఉక్రెయిన్ కోసం కొత్త ఫిరంగి మందుగుండు సామగ్రిని ప్రకటించింది. ప్యాకేజీలో మైమార్స్ బహుళ రాకెట్ వ్యవస్థ, ఫిరంగి రౌండ్ల కోసం మందుగుండు సామగ్రి ఉన్నాయి. రష్యాకు వ్యతిరేకంగా తనను తాను రక్షించుకోవడానికి ఉక్రెయిన్‌కు ఆయుధాలు, సహాయాన్ని అందించడానికి యుఎన్, ఇతర మిత్రదేశాల ప్రయత్నానికి అమెరికా నాయకత్వం వహిస్తోంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వాట్సాప్ మరోఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫొటోలు, వీడియోలు, ఎమోజీలు, స్టిక్కర్‌లను ఉపయోగించి విష్ చేసేలా మార్పులు చేసింది. దీనికోసం ప్లే స్టోర్, యాప్ స్టోర్ ద్వారా థర్డ్-పార్టీ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

# పడిపోయిన పీసీ సేల్స్

కరోనా మహమ్మారి ఉధృతి వేళ.. వర్క్ ఫ్రం హెూం కల్చర్‌తో డిజిటల్ సేవల డిమాండ్ పెరిగింది. దీంతో 2020 నుంచి గతేడాది ప్రారంభం వరకు పర్సనల్ కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లకు ఫుల్ గిరాకీ వచ్చింది. కానీ, తర్వాత కాలంలో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంతో ఇంధన వ్యయం.. అటుపై ధరలు పైపైకి దూసుకెళ్లాయి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి వివిధ బ్యాంకులు వడ్డీరేట్లు పెంచేయడంతో ఆర్థిక మాంద్యం ముప్పు ముందుకు తోసుకొచ్చింది. ఫలితంగా అన్ని రంగాల సంస్థలు పొదుపు మంత్రం పటిస్తున్నాయి. 2021తో పోలిస్తే 2022లో ప్రపంచవ్యాప్తంగా ల్యాప్‌టాప్‌లు, పర్సనల్ కంప్యూటర్ల గిరాకీ 16 శాతం తగ్గింది. గతేడాది కేవలం 28.51 కోట్ల ల్యాప్‌టాప్‌లు మాత్రమే అమ్ముడయ్యాయని మార్కెట్ రీసెర్చ్ సంస్థ కనాలియాస్ (%ఝఖఖశ్రీఎం%) పేర్కొంది. కరోనాకు ముందుతో పోలిస్తే గ్లోబల్ పర్సనల్ కంప్యూటర్స్ సేల్స్ 2022లో సానుకూలంగానే ఉన్నాయని వ్యాఖ్యానించింది. 2019తో పోలిస్తే 2022లో ఏడు శాతం ఎక్కువగానే పర్సనల్ కంప్యూటర్ల సేల్స్ నమోదయ్యాయి. ఇక డెస్క్‌టాప్ కంప్యూటర్లు, నోట్‌బుక్‌ల విక్రయాలు 2022 నాలుగో త్రైమాసికంలో 29 శాతం తగ్గి 6.54 కోట్లకు పడిపోయాయి. నోట్‌బుక్స్ సేల్స్ 30 శాతం పతనమై 5.14 కోట్లకు పరిమితం అయ్యాయి. అంతర్జాతీయంగా పర్సనల్ కంప్యూటర్ల విక్రయంలో అగ్రభాగం.. లెనోవో అందుకోగా, తర్వాతి జాబితాలో హెచ్‌పీ, డెల్, ఆపిల్, అసుస్ నిలిచాయి. గతేడాది చివరి త్రైమాసికంలో నోట్‌బుక్స్ సేల్స్ 30 శాతం తగ్గి 5.14 కోట్లకు పరిమితమైతే.. గత ఏడాది కాలంలో 19 శాతం తగ్గి 22.38 కోట్లతో సరిపెట్టుకున్నాయి. డెస్క్‌టాప్ కంప్యూటర్ల విక్రయాలు 2022 నాలుగో త్రైమాసికంలో 1.41 కోట్లు (24 శాతం పతనం) నమోదైతే.. ఏడాది మొత్తంలో ఏడు శాతం తగ్గి 6.13 కోట్లకు దిగి వచ్చాయి. చివరి త్రైమాసికంతోపాటు గతేడాది సేల్స్‌లో లెనోవోదే టాప్. 29 శాతం సేల్స్ తగ్గినా 2022లో లెనోవో ల్యాప్‌టాప్‌లు 1.55 కోట్లు అమ్ముడయ్యాయి. ఇది మొత్తం సేల్స్‌లో 23.9 శాతం. రెండో స్థానంలో ఉన్న హెచ్‌పీ 1.32 కోట్ల ల్యాప్‌టాప్‌లు విక్రయించింది. గతేడాది మొత్తం విక్రయాల్లో 19.4 శాతం మార్కెట్ షేర్ సొంతం చేసుకున్నది. తర్వాతి స్థానంలో ఉన్న డెల్ 1.08 కోట్లతో 17.4 శాతం వాటా, ఆపిల్ 9.5 శాతం, అసుస్ 7.2 శాతం వాటా కలిగి ఉన్నాయి.



న్యూ అప్‌డేట్



## హార్ట్ రేట్‌ని చెప్పే స్మార్ట్ రింగ్

మనసైన వారికి ఇచ్చే అందమైన బహుమతుల్లో ప్రధానమైనది ఉంగరం. ఈ ఉంగరాలు తీపి జ్ఞాపకాలను మాత్రమే గుర్తుచేస్తాయి. అదే మీకు నచ్చిన వ్యక్తికి ఆరా జెన్3 టైటానియమ్ స్మార్ట్ రింగ్ కానుకగా సమర్పించి చూడండి! అది వారికి ఆనందాన్ని పంచడంతోపాటు ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తుంది. సాంకేతికతను పొదుగుకున్న ఈ స్మార్ట్ రింగ్ హార్ట్ రేట్‌ను తెలుపుతుంది. శరీర ఉష్ణోగ్రతను తెలియజేస్తుంది. ఏ రోజు ఎన్ని అడుగులు వేశామో లెక్కగట్టి చూపుతుంది. ఎంత హాయిగా కునుకు పట్టిందీ చెప్పేస్తుంది. ఇన్ని చెప్పే స్మార్ట్ రింగ్‌ను ఒక్కసారి చార్జ్ చేస్తే నాలుగైదు రోజులు పనిచేస్తుంది. ఇంకా చెప్పాలంటే.. వేలు పట్టుకొని మెరుగైన ఆరోగ్యం సాధించే దిశగా అడుగులు వేయిస్తుందన్నమాట. సిల్వర్, గోల్డ్, బ్లాక్, రోజ్ గోల్డ్ రంగుల్లో లభించే.. ఈ స్మార్ట్ రింగ్ ధర సుమారు రూ.25,000.

సమాచారం

## పాటల పల్లకీలో ఊరేగుతూ..



చెవి కండరాలు నొప్పి పుట్టేలా ఇయర్ ఫోన్ బడ్స్‌ను లోపలికి దోప్పించుకొని ఇబ్బందిపడే సమస్యకు మంగళం పాడుతూ రూపొందించినవే హాకీ మిక్స్ హెడ్‌బ్యాండ్ హెడ్‌ఫోన్స్. క్రీడాకారులు, మార్నింగ్ జాగర్స్ కోసం వీటిని ప్రత్యేకంగా డిజైన్ చేశారు. వీటిని తలకు బ్యాండ్‌గా ధరిస్తే చాలు.. వినసొంపైన సంగీతం కర్ణభేరికి చేరిపోతుంది. ఇవి ధరించడం ద్వారా చెవికి ఇయర్‌బడ్స్ బెడద తప్పించినట్టు అవుతుంది. చెవి కండరాలు నొప్పితో రాగాలు తీయవు ఇక! వీటిలో పవర్‌ఫుల్ బాస్ కలిగిన స్పీకర్లు ఉండటంతో చెవికి అంగుళం దూరంలో ఉన్నా.. కర్ణభేరికి శ్రావ్యమైన శబ్దాన్ని చేరుస్తాయి. ఒకసారి చార్జింగ్ చేస్తే ఎనిమిది గంటలు నిరాటంకంగా పాటలు వినొచ్చు. మీరు అథ్లెట్ అయితే హెడ్‌బ్యాండ్ హెడ్‌ఫోన్స్ ధరించి.. పాటల పల్లకీలో ఊరేగుతూ రెండు మారథాన్లు విజయవంతంగా పూర్తిచేయొచ్చు!

## మైండ్ బ్లోయింగ్.. యుబ్లో!



స్విస్ వాచీలంటేనే ప్రత్యేకం! అందులోనూ మరిన్ని సొబగులు ఇముడ్చుకొని వస్తున్నాయంటే ఎదురుచూపులు అన్నీ ఇన్నీ ఉండవు. అందుకు తగ్గట్టుగానే, పసిడి డయల్‌తో క్లాసిక్ ఫ్యూజ్ ఒరిజినల్ మోడల్‌ను విపణిలోకి విడుదల చేసింది ప్రముఖ గడియారాల తయారీ సంస్థ యుబ్లో. దాంతోపాటు టైటానియం మెరుపులు, సెరామిక్ సొగసులు కలిగిన వాచీలనూ రూపొందించింది. రత్నాలు పొదిగిన డయల్ చూడగానే కాలం ఒక క్షణం ఆగిపోతే బాగుంటుందేమో అనిపిస్తుంది. 33, 38, 48 మిల్లీమీటర్ల వ్యాసంతో మూడు సైజులలో వీటిని అందుబాటులోకి తెచ్చింది. దశాబ్దాల పూర్వం క్లాసిక్ ఫ్యూజ్ వాచీలను రూపొందించిన యుబ్లో సంస్థ తాజాగా అదే మోడల్‌కు కొత్త నగిషీలు అద్ది మళ్లీ అందుబాటులోకి తెచ్చింది. వీటి ధర అచ్చంగా రూ.5,60,000 మాత్రమే!

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం



'నేను ఏది చేసినా అందులో తప్పులు వెతకడమే పనిగా పెట్టుకుంటున్నారు కొందరు. అది వాళ్లకు ఆనందం కలిగించి ఉండొచ్చు. అందుకే ఇవన్నీ పట్టించుకోకపోయినా కాస్త జాగ్రత్తగా అయితే ఉంటాను. ఎందుకంటే నాకంటూ ఇప్పుడు ఓ పెద్ద ఫ్యామిలీ ఉంది." - ప్రియాంక చోప్రా



**27**

శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని, కీర్తిసురేశ్ నటించిన 'దసరా' ఈ నెల 27 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటించింది.



### మహేశ్ వాయిస్ మాడ్యులేషన్‌కు ఫిదా అయ్యా...

మహేశ్‌తో కలిసి రెండోసారి నటించడంపై పూజా హెగ్డే ఆనందం వ్యక్తం చేసింది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. మహేశ్ - పూజా ఇద్దరూ 'మహర్షి'లో ఆడిపాడిన విషయం తెలిసిందే. ఆ సినిమా సూపర్ సక్సెసను సొంతం చేసుకొంది. దీంతో మహేశ్ 28వ సినిమాలోనూ ఈ బుట్టబొమ్మకు అవకాశం వచ్చింది. ఈ ప్రాజెక్ట్ గురించి పూజా మాట్లాడుతూ ఇందులో తన పాత్ర ఇప్పటి వరకు చేసిన సినిమాలతో పోలిస్తే చాలా భిన్నంగా ఉంటుందని తెలిపింది. కొత్తగా కనిపిస్తానని చెప్పింది. ఇక మహేశ్ గురించి మాట్లాడుతూ అద్భుతమైన నటుడంటూ పొగడ్తల వర్షం కురిపించింది. ప్రత్యేకించి మహేశ్ వాయిస్ మాడ్యులేషన్‌కు తాను ఫిదా అయినట్లు చెప్పింది. మహేశ్‌ని ఇంతకు ముందెప్పుడూ చూడని గెటప్‌లో చూస్తారన్నది.



### ఆరాధ్య బచ్చన్‌పై ఫేక్ న్యూస్ తొలగించండి : హైకోర్టు ఆదేశం

అమితాబ్ మనుమరాలు ఆరాధ్య బచ్చన్‌పై ఇటీవల యూట్యూబ్‌లో ఫేక్ న్యూస్ ప్రచారం చేశారు. దీంతో ఐశ్వర్య రాయ్ బచ్చన్ కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు యూట్యూబ్‌కు ఆదేశాలు జారీ చేసింది. తక్షణమే ఆ వార్తలను తొలగించాలని కోర్టు ఆదేశించింది. భవిష్యత్తులోనూ ఇలాంటి ఫేక్ వార్తలను వ్యాప్తి చేయరాదు అని యూట్యూబ్‌ను హెచ్చరించింది. యూట్యూబ్‌లో 11 ఏళ్ల ఆరాధ్య ఆరోగ్యం గురించి ఇటీవల ఫేక్ న్యూస్ రిపోర్ట చేశారు. ఈ నేపథ్యంలో ఐశ్వర్య రాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్‌లు కోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ సమయంలో ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్న వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్‌ను హైకోర్టు నిలదీసింది.

## క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



### డబ్ల్యూటీసీ ఫైనల్లో వార్నర్‌కు చోటు

ప్రతిష్ఠాత్మక ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)తో పాటు యాషెస్ సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టులో డేవిడ్ వార్నర్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇటీవల కాలంలో ఫామ్ కోల్పోయిన వార్నర్ స్థానంపై ఊహాగానాలకు తెరదించుతూ క్రికెట్ ఆస్ట్రేలియా బుధవారం 17మంది సభ్యుల జట్టును ప్రకటించింది. వార్నర్‌తోపాటు ఓపెనింగ్ స్థానానికి పోటీపడుతున్న మార్కస్ హారిస్, మాట్ రెన్‌షా, ఉస్మాన్ ఖవాజాకూడా జట్టులో చోటు సంపాదించారు. యాషెస్ సిరీస్ జూన్ 16న ఆరంభం కానున్నది. తొలి రెండు టెస్టుల్లో ప్రదర్శనతో డబ్ల్యూటీసీ టోర్నీకి తుది జట్టును ప్రకటించనున్నారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

చెన్నై X హైదరాబాద్
చెన్నై- రా.7.30

# ఫిక్సింగ్ కలకలం..
## బీసీసీఐకి సమాచారమిచ్చిన సిరాజ్




భారత క్రికెట్ జట్టులో ఫిక్సింగ్ మరోమారు కలకలం రేపింది. శ్రీలంక, న్యూజిలాండ్‌పై వరుస సిరీస్ విజయాలతో దూకుడుమీదున్న టీమ్‌ఇండియాకు సంబంధించి అంతర్గత సమాచారం కావాలంటూ ఒక గుర్తు తెలియని వ్యక్తి యువ ప్లేయర్ మహమ్మద్ సిరాజ్‌ను సంప్రదించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని బీసీసీఐ అవినీతి నిరోధ యూనిట్(ఏసీయు) దృష్టికి సిరాజ్ తీసుకెళ్లాడు. వెంటనే అప్రమత్తమైన ఏసీయు జరిగిన ఉదంతం ఆరా తీసింది. బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని డబ్బులు కోల్పోయిన హైదరాబాద్‌కు చెందిన ఒక డ్రైవర్ టీమ్‌ఇండియా సమాచారం కోసం సిరాజ్‌ను సంప్రదించినట్లు బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. జట్టులో ఏం జరుగుతుందో చెప్పాలంటూ సిరాజ్‌కు సదరు వ్యక్తికి వాట్సాప్‌లో మెస్సెజ్ పెట్టినట్లు తెలిసింది. బోర్డు అధికారుల సమాచారం మేరకు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం చోటు చేసుకున్న తర్వాత బీసీసీఐ సీరియస్‌గా వ్యవహరిస్తున్నది. ఐపీఎల్‌లో ప్రతీ జట్టుతో ఒక ఏసీయు అధికారిని నియమించారు.

# చంద్రబాబు కలను నిజం చేయడానికి టీడీపీ శ్రేణులు కృషి చేయాలి: కాసాని

## ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు



తెలుగు రాష్ట్రాల్లో ప్రతి బీదవాడు కోటీశ్వరుడు కావాలన్నదే తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆశయమని. ఈ లక్ష్యం దిశగా ఆయన ప్రత్యేక విజన్‌తో ముందుకు వెళుతున్నారని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. తెలుగు ప్రజల సంక్షేమం కోసమే చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని. ఇందుకోసం ఆయన పార్టీలో ప్రతి రోజు అందరితో చర్చిస్తున్నారని చెప్పారు. గురువారం ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. ముందుగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాలను అర్పించి నివాళులు అర్పించారు. తదనంతరం తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కేకు కట్ చేసి శుభాకాంక్షలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబు 73 ఏళ్ల వయస్సులోనూ నిరంతరం యువకునిలా పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి రోజు ఉదయం ఆంధ్రప్రదేశ్. తెలంగాణ రాష్ట్రాలలో ప్రజా సంక్షేమం కోసం ఏమి చేస్తే బాగుంటుందని పార్టీ నాయకులతో టెలికాన్ఫరెన్స్ ను నిర్వహిస్తూ అందరి సూచనలిస్తూనే. మా నుంచి సలహాలను తీసుకుంటున్నారని చెప్పారు. నిష్ట. నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడని. ప్రజలకు మంచి జరిగేలా కొత్త విధానాలను. వ్యవస్థలను ఏ విధంగా అందించాలని నిరంతరం ఆలోచిస్తూ అదే లక్ష్యసాధన దిశగా పనిచేస్తుంటారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పేదలందరూ కోటీశ్వరులను చేయాలన్నది ఆయన కల అని. తన కలను ఏ విధంగా సాకారం చేయాలన్న దానిపై చంద్రబాబు వద్ద ప్రత్యేక విజన్ సిద్ధంగా ఉందన్నారు. గతంలో విజన్ 2020 ని ప్రవేశపెట్టి దానిని అమలు చేసి చూపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. నాటి ఆయన విజన్ ఫలితంగానే నేడు వేల కోట్ల విలువైన ఐటీ ఫలాలు చేతికందుతున్నాయని. తద్వారా రాష్ట్ర సంపద ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోందన్నారు. పేదవాడు కోటీశ్వరుడు అయ్యే వరకు నేను నిద్రపోనని చంద్రబాబు చెప్పారని. అందుకు తగిన కార్యాచరణను కూడా సిద్ధం చేసిన ఆయన పార్టీలోని నాయకులకు సమగ్రంగా వివరించారని చెప్పారు. విజన్ 2020 తీరుగానే నేడు ప్రతి పేద వాడిని కోటీశ్వరుడిని చేయాలన్న చంద్రబాబు నాయుడు నినాదాన్ని నిలబెట్టేలా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కృషి చేయాలని కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. చంద్రబాబు తీసుకుంటున్న ఈ నినాదాన్ని దిగ్విజయం చేయడమే ఆయన పుట్టిన రోజున మనము ఆయనకు ఇచ్చే నిజమైన కానుక అని అన్నారు. ప్రపంచంలో ఎవరూ చేయని పనిని మన నాయకుడైన చంద్రబాబు చేయబోతున్నారని ప్రశంసించారు. బీదవాడిని కోటీశ్వరులను చేయడమనే చంద్రబాబు విధానాన్ని మీడియా మాధ్యమం ద్వారా ప్రపంచానికి. ప్రజలకు తెలియజేయాలని సూచించారు. చంద్రబాబు నాయుడు తెలంగాణలో చేసిన అభివృద్ధి తాలుకూ నిర్మాణాలతో సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో. పార్టీ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలన్న తెలుగుయువత అధ్యక్షుడు పొగాకు జయరామ్ చందర్ నిర్ణయాన్ని అభినందిస్తున్నామని అన్నారు. సెల్ఫీ విత్ చంద్రబాబు డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని గ్రామ స్థాయి వరకు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని టీడీపీ శ్రేణులకు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు.

పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో 5వ తేదిన బాబు జగ్జీవన్ రామ్. 11వ తేదిన జ్యోతిరావుపూలె. 14వ తేదిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల మాదిరిగానే.. ఈ మాసంలోనే మన నాయకుడు చంద్రబాబు పుట్టిన రోజును 20వ తేదిన జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తితో చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్లో ఏపీ శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నప్పుడే అంబేద్కర్ స్మృతివనం ఏపీలో పెట్టాలని నిర్ణయించి పనులను చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించడం జరిగింది. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం లేదు. చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా పేదరికం లేని సమాజాన్ని చూడాలనే చంద్రబాబు ఆలోచనపై ఒక విధాన పత్రాన్ని విడుదల చేయబోతున్నారు. చంద్రబాబు ఆలోచనలను ముందుకు తీసుకుపోదామని అన్నారు.

జాతీయ తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి తిరునగరి జ్యోత్స్న మాట్లాడుతూ... తన పనితనంతో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించే మన నాయకుడు మనకు ఆదర్శప్రాయుడు. చంద్రబాబు చేసిన అభివృద్ధి అనిర్వచనీయం. రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ ఎలా చేయాలో చూపిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాలకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.మల్కాజిగిరి పార్లమెంట్ పార్టీ అబ్జర్వర్ కందికంటి అశోక్కుమార్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి వర్గానికి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరామ్ చందర్ మాట్లాడుతూ... విజన్-2020 ద్వారా ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధే నినాదంగా ముందుకు సాగిన వ్యక్తి అని అన్నారు. జీనోమ్ వ్యాలీలో కరోనా వ్యాక్సిన్ను తయారు చేసి ప్రపంచానికి అందించడం జరిగిందంటే అది చంద్రబాబు గొప్పతనమేనని అన్నారు. తెలుగు యువత తరపున సెల్ఫీ విత్ హాష్ ట్యాగ్ సిబిఎన్ డెవలప్రెలంగాణ అనే కార్యక్రమాన్ని చేయబోతున్నామని అన్నారు. గ్రామాలలో. నియోజకవర్గాలలో చంద్రబాబు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సెల్ఫీ తీసి దీనికి హాష్ ట్యాగ్ చేయాలని పార్టీ నాయకులను కోరుతున్నామని అన్నారు. సీనియర్ టీడీపీ నాయకులు సామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... మనందరిని నాయకులుగా తయారు చేసింది చంద్రబాబు అన్నారు. రాష్ట్ర పార్టీ మహిళా నాయ కురాలు షకీలారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఒక ఫైటర్. ఒక మార్గదర్శిఅని అన్నారు. చంద్రబాబు మహిళా పక్షపాతి అని అన్నారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

**సెల్ఫీ విత్ హాష్ ట్యాగ్ సిబిఎన్ డెవలప్డ్ పోస్టర్‌ను విడుదల**

తెలుగుయువత తరపున సెల్ఫీ విత్ హాష్ ట్యాగ్ సిబిఎన్ డెవలప్డ్ తెలంగాణ అనే పోస్టర్ ను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్తోపాటు పార్టీ నాయకులు శాంతికి సంకేతమైన పావురాలను గాలిలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మీడియా కమిటీ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్. టీఎన్ టీయూసీ అధ్యక్షులు ఎం.కె. బోస్. ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపి. లీగల్ సెల్ అధ్యక్షులు రఘు వర్ధన్ ప్రతాప్. సాంస్కృతిక విభాగం అధ్యక్షులు చంద్రమోహన్. రాష్ట్రపార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు సాయి తులసి. సంధ్యపోగు రాజశేఖర్. రాష్ట్ర కార్యదర్శి మన్నె సంజీవరావు. భువనగిరి పార్లమెంట్ పార్టీ అబ్జర్వర్ కుందారపు కృష్ణాచారి. రాష్ట్ర పార్టీ నాయకులు కాసాని వీరేష్, అజ్మీరా రాజునాయక్. గడ్డి పద్మావతి. షేక్ ఆరిఫ్. తాళ్లూరి జీవన్ కుమార్. వేజెండ్ల కిశోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జీవితచరిత్ర ఆధారంగా లోకనాయకుడు సినిమా

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఆయన జీవిత చరిత్ర ఆధారంగా త్వరలో సినిమా తెరకెక్కనుంది. లోక నాయకుడు పేరుతో ఈ సినిమాను దర్శకుడు కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఆయన బయోగ్రఫీ సినిమా ట్రైలర్‌ను గురువారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ విడుదల చేశారు. కార్యక్రమంలో దర్శకుడు కిరణ్‌కుమార్. టీడీపీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, బండారి వెంకటేశ్, టీటీడీపీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, కాసాని సాయి. తదితరులు పాల్గొన్నారు. నిబద్ధత గల దార్శనిక ప్రజా నాయకుడు అయిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవిత చరిత్ర ఆధారంగా లోకనాయకుడు సినిమాను నిర్మించడం సంతోషకరమని టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమకాలీన రాజకీయ పరిస్థితులు. ప్రత్యేకించి నవ్యాంధ్ర ప్రదేశ్‌లో అప్రజాస్వామిక విధానాలు. ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను ఈ సినిమాలో చక్కగా చూపించారని దర్శకుడు కిరణ్ కుమార్‌ను అభినందించారు. ప్రస్తుత విద్వేష రాజకీయాల నేపథ్యంలో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సమర్ధ నాయకుడు, దార్శనికుడు. రాజకీయ ఉద్దండుడైన తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వమే శ్రీరామ రక్ష అని ప్రజలంతా భావిస్తున్న వాస్తవ పరిస్థితులకు లోకనాయకడు సినిమా అద్దం పడుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు జీవిత చరిత్రకు చిత్రరూపం ఇచ్చినందుకు దర్శకుడు కిరణ్‌కుమార్ కు, చిత్ర బృందానికి అభినందనలు తెలుపుతూ లోకనాయకుడు చిత్రం ప్రజల మన్ననలు పొంది భారీ విజయం సాధించాలని కాసాని జ్ఞానేశ్వర్ ఆకాంక్షించారు. కాగా, చంద్రబాబు నాయుడు జననం. బాల్యం. రాజకీయ ఆరంగేట్రం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్ర ప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టడం. తదనంతరం ఆయన 40 సంవత్సరాల రాజకీయ జీవిత చరిత్రను లోక నాయకుడు పేరిట తెరకెక్కించడం జరిగిందని దర్శకుడు కిరణ్‌కుమార్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు నాయుడు పరిపాలన, సమకాలీన రాజకీయాలు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కక్ష్యపూరిత రాజకీయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్పృషిస్తూ.. ఇక్కడి ప్రజల కష్టాలు తీరాలంటే సమర్థుడైన ఒకే ఒక్క నేత చంద్రబాబు నాయుడు నాయకత్వం మాత్రమేనని ప్రజలు కోరుకుంటున్నారని, దీన్నే కథాంశంగా తీసుకొని లోకనాయకుడు సినిమాను తీసినట్లు దర్శకుడు కిరణ్ కుమార్ తెలిపారు.



ట్రైలర్‌ను విడుదల చేసిన టిటిడిపి అధ్యక్షులు కాసాని

చైతన్యరథం

# తెలంగాణలో 'చంద్రన్న' జన్మదినోత్సవ వేడుకలు





















